VISALAANDHRA Phone 6396

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సం 2656

సంపుటి 17, సంచిక 186 | విజయవాడ 17—10—1967 మంగళవారం | 6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషనుశేటు అక్టోబరు నెలలో మాత్రమే

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 40-00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21-00	...	రు. 23-00
3 నెలలకు	రు. 11-00	...	రు. 13-00

ఈజిప్టులో యోకువ్యాపారం జాతీయం

కైరో, అక్టోబరు 16

రానున్న 18 మాసాలలోగా అన్ని రకాల బోకు వ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయం చేస్తుందని ఈజిప్టు ప్రభుత్వం ఈరోజు ప్రకటించింది.

నాసర్ అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గం ఈ నిర్ణయం చేసింది. ప్రభుత్వం తీసుకురాదలచిన సమాజిక మార్పుల్లో ఇదొక భాగమని ప్రభుత్వం తెలిపింది.

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభానికి జనసంఘ్‌దే బాధ్యత

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం తరఫున శ్రీ రమేశ్ సిన్హా స్పష్టీకరణ

యు.పి. కమ్యూనిస్టు యస్. యస్.పి. మంత్రుల రాజీనామా

లక్నో, అక్టోబరు 15

యు. పి. మంత్రివర్గంలోని 7 గురు యస్. యస్. పి. కమ్యూనిస్టు మంత్రులు నిన్న రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలు నిన్న ఇచ్చారు. (పం.)

కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. మంత్రుల రాజీనామా పత్రాలను ఆ యా పార్టీల నాయకులు విడి విడిగా ముఖ్యమంత్రికి అందజేశారు.

ఉత్తరప్రదేశ్ శాసనసభ కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భైకాలాల్, శ్రీ రమేశ్ సిన్హాలు తమ పార్టీ మంత్రుల రాజీనామా పత్రాలను అందజేశారు.

ఎస్. ఎస్. పి. జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ జనదేవ్‌సింగ్, మరో ఇద్దరు తమ పార్టీ నాయకులతో కలసివెళ్ళి, తమ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులు, ఇద్దరు డిప్యూటీ మంత్రుల సంయుక్త రాజీనామా లేఖను సమర్పించారు.

భూమిస్వాధీన కమిషన్ సమస్యపై తమ పదవులకు రాజీనామా ఇచ్చిన కమ్యూనిస్టు మంత్రులు: శ్రీ జార్జిరాయ్ (ఆహార-పౌర సరఫరా శాఖ మంత్రి) శ్రీ రుస్తుమ్ సతీన్ (డిప్యూటీ హోంమంత్రి)

రాజీనామా ఇచ్చిన ఎస్. ఎస్. పి మంత్రులు: శ్రీ ప్రభునారాయణ్‌సింగ్ (కార్మిక మంత్రి) శ్రీ రామ్‌స్వరూప్‌వర్మ (ఆర్థికమంత్రి) శ్రీ సంగర్‌దేవ్ విశారద్ (పి. డబ్ల్యూ. డి. మంత్రి) శ్రీ అనంతరామ్ జైస్వాల్ (విద్యాశాఖ ఉపమంత్రి) శ్రీ భూపనాథ్ యాదవ్ (వ్యవసాయశాఖ ఉపమంత్రి)

శ్రీ ఎకరాల లోపు భూవసతిగల రైతులకు 50 శాతం శిస్తు రెమిషన్ ప్రకటిస్తామన్న హామీని ప్రభుత్వం అమలు పరచనందుకు నిరసనగాను, ప్రిమెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేయబడిన ప్రభుత్వ

మిగతా 2 వ పేజీలో)

కనీస కార్యక్రమం అమలుకు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తున్నదని వెల్లడి

లక్నో అక్టోబరు 16

ఐక్యసంఘటనలోని అన్ని పక్షాలూ ఆమోదించిన కనీస కార్యక్రమాన్ని అమలు జరగనీయకుండా, అడుగడుగునా అవరోధాలు చిక్కులు గల్గించి చివరకు రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం సంక్షోభంలోపడే పరిస్థితి సృష్టించటంలో ప్రధాన బాధ్యత, పాత్ర జనసంఘ్‌దని ఉత్తర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం తరఫున శ్రీ రమేష్‌సిన్హా రాత్రి విడుదలచేసిన పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

గిట్టుబాటుగాని, చిన్న కమతాలపై భూమి శిస్తును తగ్గించడానికి జనసంఘ్ ప్రతిపాదించిన మొదటినుండి వ్యతిరేకించుకూ వచ్చారని, నిరుపేద రైతాంగంతో పాటు, పెద్ద దనాఢ్య భూస్వాములకు కూడా సౌకర్యాలు యివ్వాలని కోరారని శ్రీ రమేష్‌సిన్హా తెలిపారు.

ప్రిమెంటివ్ డెటెన్షన్ చట్ట ప్రయోగాన్ని బలపరుస్తూ, అరెస్టయిన ప్రభుత్వ ఉద్యోగుల విడుదలను వ్యతిరేకించుతున్నారని అన్నారు

రైతులనుండి సరాసరి ధాన్యం సేకరించే ప్రభుత్వ విధానాన్ని కఠినంగా జనసంఘ్ వ్యతిరేకించిందని తెలిపారు.

రాష్ట్ర ప్రజల్లో ఐక్యసంఘటన పట్ల ప్రతిష్ఠల్ని ప్రభుత్వంచే సకల అవకాశవాద పద్ధతుల్ని జనసంఘ్‌చే బట్టిందని, "అనీతిలేని పరిపాలన అనే వాగ్దానాన్ని గాలికి వదలి, పూర్వపు కాంగ్రెస్ పాలకుల్ని మరిపించే విధంగా ఉద్యోగుల నియామకం, ప్రమోషన్ల విషయంలో వ్యవహరించిందని చెప్పారు.

జనసంఘ్ ఆవలంబించుతున్న ఈ ప్రజా వ్యతిరేక సంకుచిత వ్యతిరేకంగా, ప్రజాస్వామిక, మతరహిత, సోషల్ శక్తులు ఐక్యంగా, రాజీలేని పోరాటం సాగించి లేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందని శ్రీ సిన్హా స్పష్టం చేశారు.

రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. విద్యార్థి అల్లాబాద్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ తమ మంత్రుల రాజీనామాకు తిరుగులేదని స్పష్టం చేశారు.

ఒకేసారి ఏకగ్రీవ మంత్రులు రాజీనామా చేయటం సాధారణ విషయం కాదని ముఖ్యమంత్రి అన్నారు యస్ యస్. పి. కమ్యూనిస్టు మంత్రుల డిమాండ్ తనకు ఆమోదయోగ్యం కాదు తరణ్ సింగ్ అన్నారు.

జనసంఘ్ నాయకుని ప్రగల్భాలు

కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. మంత్రుల రాజీనామా దురదృష్టకరమని ఐక్యసంఘటన ఫ్లోర్‌లీడర్ శ్రీ ప్రతాప్ నారాయణ్ త్రైపాఠి (జనసంఘ్) అన్నారు.

ఏ సమస్యపై అయితే ఈ రెండుపార్టీల నాయకులు రాజీనామా యిచ్చారో, అవలక్షణమైన కేరళ, బెంగాల్ రాష్ట్రాల్లో ప్రస్తావించడమేలేదని అన్నారు. కేరళ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రిమెంటివ్ డిటెన్షన్ శబ్దాన్ని వినియోగించుతున్నవని చెప్పారు.

చరణ్ సింగ్ రాజీనామా చేస్తారా?

తమ డిమాండ్‌ను ఆమోదించనందుకుగా కోడుతూ కమ్యూనిస్టుపార్టీ వారిని లేఖను శ్రీచరణ్‌సింగ్ నిన్న ఉదయం సమావేశం పంచారు.

జాతీ గవర్నరు రాజీనామా యివ్వాలని ఆలోచించుతున్న దృష్ట్యా, దాన్యసేకరణ, వగైరా సమస్యల విషయమై పరిశీలనకు ఐక్యసంఘటన సమావేశాన్ని ఏర్పాటు చేయలేనని ఆయన వారినట్లు తెలుస్తోంది.

జనసంఘ్, జనకాంగ్రెసుతో ముఖ్యమంత్రి మంతనాలు

పరిస్థితి యిలా వుండగా జనకాంగ్రెస్, జనసంఘ్ మంత్రులు చరణ్ సింగ్ కలుసుకొని, మంతనాలు జరిపారు. కమ్యూనిస్టు, యస్. యస్. పి. డిమాండును అంగీకరించని ముఖ్యమంత్రి "ధైర్యాన్ని" వీరు శ్లాఘించారు.

సీ. ఫిఫర్ ఆస్పత్రి డాక్టరు అమానుష చర్యలు

మంత్రికి విజ్ఞాపన సమర్పణ

హైదరాబాద్ అక్టోబరు 15

హైదరాబాదు. సీరోవర్ హాస్పిటల్ డాక్టరు రామదాసు రోగులపట్ల ప్రదర్శిస్తున్న అమానుష వైఖరిపై రాష్ట్ర వైద్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు నిన్న ఒక విజ్ఞాపనపత్రం సమర్పించబడింది. ఈ విజ్ఞాపనను భారత మానవ సమాజ్ కార్యదర్శి శ్రీ విద్యాసాగర్, అధ్యక్షుడు శ్రీ మోహన్న శ్రీనివాస్ ప్రభృతులు సమర్పించారు.

ఈ విషయంపై విచారణ జరిపి తగిన చర్యలను తీసుకోగలమని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

బంగ్లా కాంగ్రెస్‌తో 9 మంది శాసన సభ్యుల తెగతెంపులు

కబీర్ ముఠా ద్రోహం చెయ్యనున్నదా?

కలకత్తా, అక్టోబరు 16

బెంగాల్ శాసన సభలో బంగ్లా కాంగ్రెస్‌కు చెందిన తొమ్మిది మంది శాసన సభ్యులు, బంగ్లా కాంగ్రెస్ కార్యవర్గానికి చెందిన ఒక సభ్యుడు, తమ పార్టీతో సంబంధాలు తెగ తెంపులు చేసుకొంటూ నేడు ప్రకటించారు.

పై సంస్థ ప్రధాన కార్యదర్శికి సంయుక్తంగా ఒకలేఖ్యరాస్తూ యీ విషయం తెలియచేశారు.

పోయేవారు ఊరక బైటికి పోకుండా బంగ్లా కాంగ్రెస్ ప్రజల విశ్వాసం పోగొట్టుకున్నదనీ. దానికి భవిష్యత్తు లేదని ఆరోపణలు పెట్టారు.

ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూల్చడానికి కుట్ర పన్నిన శ్రీ కబీర్ తమ్ముడైన బెంగాల్ అభివృద్ధిశాఖమంత్రి జహాంగీర్ కబీర్ గూడా ఇందులో పాల్గొన్నాడు.

వియత్నాం శాంతికి భారత-బల్గేరియాల సంయుక్త విజ్ఞప్తి

సోఫియా అక్టోబరు 16

శాంతికాముక దేశాలన్నింటి ప్రయోజనాల దృష్ట్యా, వియత్నాంలో యుద్ధాన్ని వెంటనే నివారించాలని భారత - బల్గేరియాలు నేడొక సంయుక్త ప్రకటనలో కోరాయి

భారత ప్రధాని ఇందిరాగాంధీ, బల్గేరియా ప్రధాని తిరోవ్‌ల సంభాషణల అనంతరం ఈ ప్రకటన విడుదలయింది.

వియత్నాం యుద్ధవిరమణకు వెంటనే తర్కగా ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులు తక్షణం నిలిపివేయాలని ఈ ప్రకటన కోరింది.



విదేశాలనుండి శ్రీ దేశాయి గొప్ప 'ఆశాభావం'తో తిరిగి వచ్చాడు. — మధ్యలో ఎవరూ చిల్లి పొడవకుండావుంటే...

—శంకర్స్ వీక్లీ సౌజన్యంతో

అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభకై తూర్పు జర్మనీ భారతపార్టీల సంయుక్త విజ్ఞప్తి

బెర్లిన్, అక్టోబరు 16

ప్రపంచ కమ్యూనిస్టు, వర్కర్ల పార్టీ మహాసభ సాధ్యమయినంత త్వరలో జరగాలని, తూర్పు జర్మనీ-భారత కమ్యూనిస్టుపార్టీలు సంయుక్త ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశాయి

తూర్పు జర్మనీలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గం 4 రోజుల పర్యటన అనంతరం ఈ ప్రకటన వెలువడింది.

బెర్లిన్ సందర్శించిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గానికి చైర్మన్ శ్రీ డాంగే నాయకత్వం వహించారు. తూర్పు జర్మనీ పార్టీతో ఈ ప్రతినిధివర్గం చర్చలు జరిపింది.

వియత్నాంలో అమెరికా దురాక్రమణను సంయుక్త ప్రకటన ఖండించింది.

భారత విదేశీ వ్యవహారాలలో జాన్ పాలసీ తొక్కాన్ని ఖండించింది. తూర్పుజర్మనీ భారత్‌ల మధ్య దౌత్యసంబంధాలు నెలకొనకుండా పశ్చిమ జర్మనీ అడ్డుకొంటున్నదని తెలిపింది.

డెన్మార్క్ సుముఖత

మాస్కో, అక్టోబరు 16

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ జరగాలనే ప్రతిపాదనకు డెన్మార్క్‌పార్టీ తన సుముఖతను ప్రకటించింది.

డెన్మార్క్, సోవియట్ పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణం అనంతరం నిన్న ఈ విషయమై సంయుక్తప్రకటన వెలువడింది

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ జరగాలని ఇప్పటికి 60 దేశాల పార్టీలు పైగా బహిరంగంగా కోరాయి.

అక్టోబరు 19 విడుదల

అలంకార్ - విజయవాడ

నాజ్ లిటిల్ బిగ్ (A C) - గుంటూరు

మోహన్ ఫిలింస్ వారి దిల్ నెపుకార్

నిర్మాత, దర్శకుడు: సంగీతం (ఈస్ట్ మన్ కలర్)

మోహన్ కల్యాణ్‌జీఆనంద్‌జీ —శ్రీ వెంకటరమణా రిలీజ్

భేదాలు విస్మరించి ప్రజా సేవకై పాటుపడండి

కాంగ్రెసేతర ప్రభుత్వపార్టీలకు బీహార్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 16

తమ మధ్యవున్న భేదాభిప్రాయాలను తొలగించుకొని ప్రజా శ్రేయస్సుకై పాటుపడవలసిందిగా కాంగ్రెసేతర ఐక్యసంఘటన ప్రభుత్వాలలోని వివిధ పార్టీలకు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా నేడు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ జరిగే బంగ్లాకాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యేందుకు శ్రీ ప్రసాద్ సిన్హా యీ రోజు మధ్యాహ్నం విమానంలో ఇక్కడికి వచ్చిన అనంతరం పత్రికలవారితో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు.

ప్రజలు ఐక్య సంఘటన ప్రభుత్వాలను అధికారంలోనికి తెచ్చారు. ఎందుచేతనంటే గత 20 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ తను చేసిన వాగ్దానాలను నెరవేర్చుకొనలేక పోయింది

ప్రజలు అప్రమత్తులై వున్నారని నేను విశ్వసిస్తున్నాను.

బెంగాల్, రాష్ట్రంలోగానీ, లేక బీహార్ రాష్ట్రంలోగానీ, లేక యే యితర రాష్ట్రంలో గానీ, ఐక్యసంఘటన ప్రభుత్వాలను కూలద్రోయడానికి ప్రజలు యెన్నడూ కాంగ్రెస్‌తో సహకరించరు.

మరోప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ భారత రాజకీయరంగంలో యేర్పడిన శూన్యతను భారతీయ క్రాంతిదళ్ త్వరలో పూర్తిగలదని అన్నారు.

ఇందిరాగాంధి రుమేనియా పయనం

సోఫియా, అక్టోబరు 16

బల్గేరియా పర్యటన ముగించుకొని భారత ప్రధాని ఇందిరాగాంధి ఈరోజు రుమేనియాకు బయలుదేరారు.

భారత ప్రధాని రుమేనియాను సందర్శించడం ఇదే ప్రప్రథమం. సోఫియా విమానాశ్రయంలో బల్గేరియా ప్రధాని ప్రభృతులు ఇందిరాగాంధికి వీడ్కోలిచ్చారు.

కాలికట్‌లో బస్సు ప్రమాదం

కాలికట్ అక్టోబరు 16

రాష్ట్ర రవాణా బస్సు ఒక కారును నిన్న ఇక్కడ జరిగిన ప్రమాదంలో ఎనిమిదిమందికి తలపై గాయాలు తగిలాయి. అర్జరిని హాస్పిటల్‌కు చేర్చారు.

విశాఖపట్టణంలో బహిరంగ సభలపై నిషేధం

విశాఖపట్టణం, అక్టోబరు 16

వాల్తేరు, విశాఖపట్టణం మునిసిపల్ ప్రాంతాలలో ముందుగా పోలీసు అనుమతి పొందకుండా ఊరేగింపులు, బహిరంగసభలు జరపరాదని పోలీసుపట్టం 30 వ సెక్షన్‌క్రింద నిషేధించారు ఈ ఉత్తర్వు రేపటినుండి ఊరుగోలపాటు అమలులో వుంటుంది

దసరాసెలవుల అనంతరం అన్నికళాశాలలను తిరిగి తెరవనున్నప్పుడు, మరియు దక్షిణతీరంలో యీ విషయ పత్రికలకు జారీ చేసినట్లు తెలియజేయ బడింది.

మాడిఫైడ్ రెస్క్యుటేషన్స్‌ను అమలుపరిచేందుకుగా కోరుతూ విశాఖపట్టణంలో ఎ. పి. యస్. శాఖాలవిద్యార్థులు నిరవధిక సమ్మె జరుపుతున్న సందర్భంగా 30 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే. ఈ సమ్మె సంబంధంగానే ప్రత్యేక పత్రికలను దారి చేయబడింది.

అక్టోబర్ 20 నుండి 30 వేలమంది బొగ్గు కార్మికులు సమ్మెకు

స్వయమైనకోర్కెలు అంగీకరించకపోతే; శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 16

వేతన సంఘం సిఫార్సు చేసినట్లుగా, కార్మికుల పని స్వభావాన్ని పరిగణనలోనికి తీసుకొని వివిధ గ్రేడులలో కార్మికులను నియమించడానికి మేనేజ్‌మెంటు ముందిగా నిరాకరిస్తే కొత్తగూడెం, యెల్లందు పెద్దపల్లి, (తండూరు గనులు) రామగుండం (గోదావరిఖని) లలోని సింగరేణి కాలరీస్ కార్మికులు 30 వేల మంది ఈనెల 20 నుండి నిరవధికంగా, ఐక్యంగా సార్వత్రిక సమ్మె సాగించగలరని ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి నేడిక్కడ పత్రికల వారితో ప్రకటిస్తూ తెలియచేశారు.

కృష్ణా, గోదావరి, జిల్లాలలో పర్యటించి ఇక్కడకు వచ్చిన అనంతరం పత్రికల వారితో ప్రకటిస్తూ యీ విషయం తెలియచేశారు

ఈ నిర్ణయాన్ని ఎ. ఐ. టి. యు. సి ఐ. యన్. టి. యు. సి. లు కూడా బలపరిచాయని, సమ్మెను నిర్వహించడానికి, పైరెండు సంఘాలు కార్యాచరణ కమిటీని యేర్పాటు చేశాయని చెప్పారు.

తన నిర్హేతుకులను అమలుపరిచేటప్పుడు కార్మికుల పని స్వభావాన్ని వారికి అప్పగించిన అదనపు బాధ్యతలు పరిగణనలోకి తీసుకొని ఆ యా కార్మికులను తగు పనులలో నియమించవలసిందిగా సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంటుకు కార్మిక వేతనసంఘం ప్రత్యేకంగా ఆదేశించిందని శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు. పాత రన్న నాదన తర్కలలోనూ, సంప్రదింపులలోనూ కార్మిక యూనియన్ చేసిన సహేతుకమైన అన్ని ప్రతిపాదనలను మేనేజ్‌మెంటు తిరస్కరించిందని ఆయన చెప్పారు.

ఈ విషయమై చేయవలసిన వివరణలు చెప్పకుండా ఆదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కార్మికులకు కల్పించవలసిన పని నాయాలను మేనేజ్‌మెంటు తిరస్కరిస్తున్నది అని ఆయన చెప్పారు.

సమ్మెకు దాని పరిణామాలకు పూర్తి బాధ్యత మేనేజ్‌మెంటుదేనని శ్రీ సత్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. సమ్మె వలన రాష్ట్రానికి ఉత్పత్తి దెబ్బతింటే దానికి బాధ్యత కార్మికులది కాదని కూడా స్పష్టం చేశారు. సమ్మెకాలంలో వేతనం గూడా చెల్లించవలసి వుంటుందని హామీనిచ్చారు.

ఈ సమ్మెలో బాధ్యత వున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని, సమస్యను సాగదీయకుండా యీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకై, జరిపే పోరాటంలో కొత్గ కార్మికులకు ఏ. పి. టి. యు. సి. పూర్తి సహకారం యిస్తుందని హామీయిచ్చారు.

ఎ. ఐ. టి. యు. సి. కార్మికులపట్ల సంప్రదింపులను ప్రతిపాదించారని అవసరమైతే సార్వత్రిక

(మిగతా 2 వ పేజీలో)

కాశ్మీర్, చండీఘర్, భాక్రానంగల్, లూధియానా, ఢిల్లీ, ఆగ్రాల సందర్శనకై

ప్రత్యేక యాత్ర

ప్రత్యేక రైలు హైదరాబాద్ నుంచి

1967 అక్టోబరు 20 వ తేదీన బయలుదేరి

1967 నవంబరు 3 వ తేదీన తిరిగివస్తుంది

ప్రత్యేక రైలులో 600 మంది యాత్రికులకు ఏర్పాట్లు వున్నాయి. అనంతరం దక్షిణ చెల్లించినవారికి మూడవతరగతి స్లీపింగ్ బర్త్‌లు లభిస్తాయి. ఇవి పరిమితంగానే వున్నవి.

ఛార్జీలు:

వసతి, భోజనం, దర్శనీయ స్థలాల సందర్శనకు అయ్యే ఛార్జీలతో సహా యీ పూర్తి యాత్రకు ఒక వ్యక్తికి రు. 400-00 లు

స్లీపరు బెర్త్‌టికి ఎనభై రూపాయలు అదనం.

1967 అక్టోబరు 17 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు బుకింగ్ తెరిచి వుంటుంది.

పై వివరాలకు, ఇతర విపరాలకొరకు దిగువ పేర్కొనవారిని సంప్రదించండి:

1. రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రం, పౌర సంబంధ, సమాచారశాఖ, హైదరాబాదు.

2 ఆంధ్రప్రదేశ్‌లోని ఇరవై జిల్లాల్లోనూ గల సహాయ జిల్లా పౌర సంబంధాధికారులు

డైరెక్టరు,

పౌర సంబంధ, సమాచారశాఖ, హైదరాబాదు

★ 'విశాలాంధ్ర' మాసోత్సవ సందర్భంలో చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు గమనించారా? ★

మీ గ్రామ పాఠశాలకు, లైబ్రరీకి విశాలాంధ్ర వస్తున్నదా, లేనిచో వెంటనే చందా కట్టండి!

కార్మిక సంఘాలను చీల్చే విచ్ఛిన్న కులకుట్రలను ఓడించండి!

ఆంధ్రప్రదేశ్ బి. ఐ. టి కార్మికసభలో ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, అక్టోబరు 15

కార్మిక సంఘాలను చీల్చే విచ్ఛిన్నకులకుట్రలను ఎదుర్కొని వారి కుట్రలను ఓడించాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి నిన్న ఐక్యతతో జరిగిన ప్రదేశ్ బి. ఐ. టి. కార్మిక మహాసభను ప్రారంభిస్తూ ఇంకా యిలా అన్నారు:

(సభ వివరాలను కొన్ని నిన్న ఇచ్చాము మిగిలిన వివరాలను నేడిస్తున్నాం.)

20 ఏళ్ళ కాంగ్రెసుపాలన

20 ఏళ్ళు కాంగ్రెసుపాలన పరిణామం దేశంలో ఆర్థిక సంక్షోభం నడ్డే సర్వతోముఖంగా వ్యాపించి వున్నదని అంటూ ఒక వైపున ప్రజల అవసరాలు పెరుగుతుంటే అందుకు తగినంతగా వస్తువుల ఉత్పత్తి పెరుగుటకు బదులు తగ్గిపోతున్నది. గుడ్డ అమ్ముడు పోవటం లేదని బట్టల మిల్లు యజమానులు రెండు లక్షల మంది కార్మికుల్ని పనుల్నుండి తొలగిస్తూ వుండున్నారు. బొగ్గు గనుల యజమానులు తగ్గినన్ని వాగెన్లు లేవని దెబ్బ నాలుగు వేల మంది కార్మికులను నిరుద్యోగులను చేశారు.

గుడ్డ బర్రగుట లేదు గనుక రెండు లక్షల కార్మికుల్ని నిరుద్యోగుల్ని చేస్తామంటున్న గుడ్డల మిల్లు యజమానులు గుడ్డలపై రూపాయికి ఎదోకటి పైసలు పెంచుటకు అంగీకరించమని ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నారు. వారు నాలుగు పెంచుకొనుటకు ప్రభుత్వం ఇప్పటికి అంగీకరించింది.

ప్రభుత్వ లొంగుబాటు

కేంద్రంలోని కాంగ్రెసు ప్రభుత్వం గుడ్డలమిల్లు యజమానులకు లొంగింది ఇంకా లొంగవచ్చు. నిమ్మెంటుమిల్లు యజమానులు అనుకూలంగా నిమ్మెంటుపై కంట్రోలు తీసివేసింది. వంతదారపై కంట్రోలు ఎత్తివేయుటకు పూనుకున్నది. ఇప్పటివరకూ చీరకిడాలరులో కిలో వంతదార 3 రూపాయలవరకు అమ్ముకుంటున్నారు. కంట్రోలు ఎత్తివేస్తే నాలుగు రూపాయలవరకు అమ్ముకొనవచ్చు.

జాతీయ ఆదాయంలో 60 వంతులు 75 శాతం పెట్టుబడులు అవహరిస్తున్నాయి. మిగిలిన 40 వంతులే 50 కోట్ల ప్రజలకు దక్కుతున్నది. ఈవిధంగా దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం వలన 6 వ పంచవర్షప్రణాళిక నష్టపోతుంది అగిపోయింది

కాంగ్రెసు ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులకుగాను రోజుకు అర్థ లక్షల రూపాయలు వడ్డీయే చెల్లిస్తుంది. వడ్డీ చెల్లించలేక వడ్డీని అప్పుతో కలిపి నూతనంగా వడ్డీ వేయమని ప్రార్థించుటకే ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి విదేశాలకు పరుగెత్తాడు.

పోరాటాలు, ఆందోళనలు చేసి కార్మికవర్గం తమ కూలీలో ఒకపావలా పెంచుకొని బజారుకువెళ్లే వస్తువుల ధరలు కార్మికులకు అందుబాటులో లేకుండా పెరిగిపోతున్నాయి.

కమ్యూనిస్టుపార్టీలో చీలికలు

నాల్గవ సాధారణ ఎన్నికలలో పదిహేడ్రాష్ట్రాల్లో కాంగ్రెసు ఓడిపోయింది. పరోక్ష రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసు ప్రభుత్వమే కూలిపోతుంది

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు కార్మిక వర్గం కలసి ఐక్యపోరాటం జరపనందునే ఆంధ్ర దేశంలో బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చింది. కమ్యూనిస్టు పార్టీని చీల్చి మార్క్సిస్టుపార్టీ వారు కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు తిరిగి అధికారంలోనికి వచ్చుటకు తోడ్పడ్డారు. కాంగ్రెసు వ్యతిరేక ప్రభుత్వాలు ఏర్పడిన కొన్ని రాష్ట్రాలలో అప్రభుత్వాలను పడిగ్నుం చేయుటకు ప్రయత్నాలు చేశారు.

కాంగ్రెసు కాంగ్రెసు వ్యతిరేక ప్రభుత్వాల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనబడుతుంది.

మద్రాసులో కాంగ్రెస్ వ్యతిరేక ప్రభుత్వం బియ్యం కొరత రాష్ట్రమైనప్పటికీ కిలో 64 పైసలకు ప్రజలకు యిస్తున్నది.

ఆంధ్రదేశం మన అవసరాలకు పోను 15.16 లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి అవుతాయి. బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన ఏర్పడిన కాంగ్రెసు ప్రభుత్వంలో కిలో బియ్యం రూపాయి పది పైసలవరకు అమ్ముతున్నారు. అధిక శిస్తులు ఎన్నో పెంపుదలతో ప్రజల మూడుగుర్రు కీలుస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీలో చీలికలు ఏర్పడకుండా ఐక్యంగావుంటుయితే దేశంలో కాంగ్రెసు నామరూపాలు కూడ లేకుండా ఓడిపోయివుండేదని అనేది నిర్వివాదం ప్రజలక్కూడా బాగతో ఉద్బోధిస్తున్నారు.

కార్మిక సంఘాల్ని చీల్చుటకు ప్రయత్నాలు

మార్క్సిస్టులు కమ్యూనిస్టు పార్టీని చీల్చుతోనే తృప్తిపడక, కార్మికసంఘాల్ని కూడ చీల్చాలనే కార్యక్రమం చేపట్టారు

శ్రీ వి. టి. రంగిచే అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును చీల్చుటకు నాయకత్వంవహిస్తే, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును చీల్చుటకు శ్రీ నండూరి ప్రసాదరావు నాయకత్వం వహించారు.

ఐక్యతే తిరుగులేని ఆయుధం

కోయంబత్తూరులో బట్టలమిల్లు యజమానులు బోనస్ తగ్గించుటకు ప్రయత్నించారు. కార్మికవర్గం ఐక్యంగా ఎదురుతిరిగితే గత్యంతరంలేక ధిక్కి వదుగెత్తిపోయి ప్రభుత్వం వద్ద నుండి అరకై లక్షలు తెచ్చి కార్మికులకు యిచ్చారు.

ఆహమ్మదాబాదులో బట్టల మిల్లు యజమానులు రూపాయికి 33 పైసలు తగ్గించుటకు ప్రయత్నిస్తే కార్మికవర్గం ఐక్యంగా నిలిచి ఎదుర్కొన్నది

ఈ మధ్య మొదటి దేశాయి కార్మికులను డి. ఎ. గడపటానికి ఇచ్చుటకు ప్రయత్నిస్తే నెల్లాయిదు 11వ తేదీన 25 లక్షల కార్మికులు సమ్మె చేస్తామని ప్రకటించటంతో గత్యంతరంలేక మొరార్జీదేశాయి కార్మికుల కోర్కెలను అంగీకరించక తప్పిందికాదు.

ఇంకా ఇంజనీరింగ్, పొగ్గు తనిఖీచేస్తున్న ఎగ్జిక్యులేటరీ కార్మికుల జీతాల పెంపుదలకు, దరల తగ్గుదలకు, నిరుద్యోగ నిర్మూలనకు కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఎంతో వున్నది.

కమ్యూనిస్టు పార్టీని చీల్చిన ప్రభుత్వాలు అనుచులే కార్మిక సంఘాలను చీల్చుటకు సంకల్పించాయి ఆరవ్ ఎలుందిపురాన కార్మికులున్న ఐ. యన్. టి. యు. సి ఐ. టి. పురాన కార్మికుల సంఘాల్ని చీల్చుటకు శ్రీ శివాలెత్తి అంబటి యాంబయ్యలు, అతి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

కార్మికుల విశ్వాసాన్ని పోగొట్టుకొన్న వీరు, తమకు నాయకత్వం కట్టబెట్టాలని లేకుండే చీల్చుతామని బెదిరిస్తున్నారు

కార్మిక ఐక్యతను కాపాడుం కార్మిక సంఘాల పరిధిని పరిరక్షిస్తే కార్మికవర్గం ఐక్యంగా పోరాడినప్పుడే తిరుగులేని విజయాలే సాధించింది. కార్మిక సంఘాల ఐక్యతను కంటికి రెప్పలా కాపాడుకొనవలసిన బాధ్యత ఐక్యతకు విఘ్నం చేయుటకు కార్మికసంఘాలను చీల్చుటకు కుట్రలు ఎన్నో కార్మికసంఘ విద్రోహుల విచ్ఛిన్నకర చర్యలను కార్మికులోకం స్థైర్యంతో ఎదిరించి కార్మిక సంఘాల ఐక్యతను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

బి. ఐ. టి. సి. గుంటూరు ఫ్యాక్టరీ బ్రాంచి నూతన కార్యవర్గం

గుంటూరు ఫ్యాక్టరీ బ్రాంచి ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులు శ్రీ బోయగడ కోటయ్య, ఉపాధ్యక్షులు శ్రీమతి కొమరాని నాగమ్మ, కార్యదర్శి శ్రీ అత్తబూరి సుబ్బారావు సహాయకార్యదర్శి శ్రీ కాసు సుబ్బారెడ్డి కోశాధికారి శ్రీ గురజోయిన కోటయ్య.

కార్యవర్గ సభ్యులు: శ్రీ కొలగాని నాగేంద్రం, శ్రీ పట్టి కోటయ్య, శ్రీ యస్. రాములు, శ్రీ కె. సహదేవరెడ్డి, శ్రీ మెళం చిన్నప్ప, శ్రీ గూడూరు ఆదుసు, శ్రీ పవ్వల కోటయ్య, శ్రీమతి కాళ్ళగడ్డ రత్నమ్మ, శ్రీ కాదిపట్టి బెన్ని, శ్రీమతి గంగోజు కమలమ్మ, శ్రీమతి బోయగడ్డ ఆదిలక్ష్మి, శ్రీమతి మాదికొండ రత్నమ్మ, శ్రీమతి మాదారపు సుందరమ్మ, శ్రీమతి అలవర్తి నాగరత్నం, శ్రీ గడం సోతురాజు, శ్రీ షేకు ఆదాం, శ్రీ కూచిపూడి చెన్నప్ప, శ్రీమతి బంగారు వజ్రం, శ్రీ తుమ్మ సాంబిరెడ్డి, శ్రీమతి బెజవాడ తిరపతమ్మ, శ్రీమతి బోయగడ దీనమ్మ శ్రీ కృష్ణమండి వెంకటరత్నం.

మరొకటి కార్మికులు నుండి ఒకర్ని. మెషిన్ హాలు నుండి యిద్దరు శ్రీ కార్మికులను కార్యవర్గంలోనికి కోఆప్టు చేసుకొనుటకు తీర్మానించారు. (మి. వి.)

ఆఫ్రోఏషియా దేశాల్లో గృహవసతి కొరత

నివారణకు తక్షణచర్యలు తీసుకోవాలని సూచన

సింగపూర్, అక్టోబరు 15

నివాస గృహాల కొరతను నివారించడానికి ఆసియా-ఆఫ్రికా దేశాల ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలని గత 8 రోజులుగా యిక్కడ జరిగిన 21 ఆసియా - ఆఫ్రికా దేశాల ప్రతినిధుల సభ కోరింది.

గృహ నిర్మాణ పరిశ్రమ, అందుకు సంబంధించిన ఇతర సమస్యలపైన ఈమహాసభ తుది సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించింది.

ఆసియా-ఆఫ్రికా అందాలలోని దేశాలలో నివాస గృహ వసతి సమస్యల్లో అల్ప లేదా లేన్నా మొత్తంమీద అన్ని దేశాలు గృహ వసతి కొరతను ఎదుర్కొంటున్నాయని సభ పేర్కొన్నది.

జనాభాలేమి అత్యధికంగా వుండటం గ్రామీణ ప్రాంతాలనుండి పెద్దయెత్తున వలసరాలు, పట్టణాలకు జనాభా తరలిరావడం ఈసమస్య తీవ్రతరం కావడానికి కారణమని మహాసభ అభిప్రాయపడింది.

గృహనిర్మాణ పథకాలను వృద్ధి పెట్టుకొని అందుకవసరమైన నిధులు కలవని ఇనుము వస్త్రాలు వస్తువుల ఉత్పత్తి తరగతి అరికట్టాలని కోరింది.

గృహనిర్మాణానికి వనరులేమీ సులభ వినియోగంలో టట్టా వ్యాపారం, గుత్తదారులను అరికట్టాలని కోరింది.

యు. పి. మంత్రుల రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

ద్యోగులను విడుదల చేయనందుకు నిరసనగానూ కమ్యూనిస్టు మంత్రులు. ఎస్. ఎస్. పి. మంత్రులు తమ పదవులకు రాజీనామా లిచ్చారు

న్యాయసమ్మతమైన ఈ ప్రజా కోర్కెలను ప్రభుత్వం అంగీకరించకపోతే. తాము మంత్రివర్గంనుండి ఉపసంహరించుకొంటామని కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి లు గత కొంతకాలంగా స్పష్టంగా ప్రకటిస్తూనే వున్నాయి

ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్‌కు కమ్యూనిస్టు మంత్రులు అందజేసిన తమ రాజీనామా పత్రంలో, కమ్యూనిస్టుపార్టీ తన మంత్రులను మంత్రివర్గంనుండి ఉపసంహరించినప్పటికీ ఐక్య సంఘటన ప్రభుత్వానికి పార్టీ పూర్తిమద్దతును ఇవ్వగలదని స్పష్టంచేశారు.

ఎస్. ఎస్. పి. మంత్రుల రాజీనామా పత్రంలో ఇలాంటి హామీ ఏదీ ఇవ్వబడ లేదని తెలియవచ్చింది

సంయుక్త కార్యాచరణ

కమ్యూనిస్టు, ఎస్ ఎస్. పి మంత్రుల రాజీనామాల అనంతరం ఉభయపార్టీలు ఒకసంయుక్త ప్రకటనచేస్తూ, భూమిశిస్తు రెమిషన్, ప్రభుత్వోద్యోగుల విడుదలకు సంబంధించి తమకోర్కెల సాధనకై రాష్ట్రవ్యాపితంగా అక్టోబరు 20 నుండిసమిష్టిగాసభలు, ప్రదర్శనలు జరుపుతామని ప్రకటించాయి.

ముఖ్యమంత్రి వెల్లడి

రేపు సాయంత్రం లోపల రాజీనామాలపై తుదినిర్ణయం తీసుకొనగలనని ముఖ్యమంత్రి చరణ్ సింగ్ పత్రికల వారితో ప్రసంగిస్తూ చెప్పారు.

"ప్రస్తుతం నేనేమీ చెప్పాలని అనుకోవడంలేదు" అని అన్నారు.

ప్రస్తుత సంక్షోభ పరిస్థితిపై మీ అభిప్రాయం మేమిటని ఎత్తి పరికడుగా ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను అడగగా 'నాకుగా ఏమీ సంక్షోభం లేదు. నేను దేనికైనా సిద్ధంగానే వున్నాను' అని అన్నారు.

"రాజీనామాల సమర్పణ సాధారణమైన విషయం కాదు అయితే రాజీనామా లివ్వబడినంత మాత్రాన సంక్షోభం ఏర్పడినట్లు నాకేమీ కన్పించటం లేదు" అని ఆయన అన్నారు.

రాజీనామాలిచ్చిన మంత్రులను, ఉప మంత్రులను తన వైపుకు తిరిగి పునఃపరిశీలించుకోవలసిందిగా కోరనున్నారా? అన్నప్రశ్నకు సమాధానంగా ప్రస్తుతానికైతే తానేమీ చేయనని ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

మూడు శిస్తు తదితర సమస్యలపై కమ్యూనిస్టులు ఎస్. ఎస్. పి. లు చెడిరింపు వైఖరి కోసం తాపత్రయంతో చేసిన ప్రకటనలు పరిస్థితిని మెరుగు పర్చబోవని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర శాసన సభా ఐక్య సంఘటన సాధ్యపడేలా నిర్ణయాన్ని, ఆ నిర్ణయం చేయటంలో దాగస్వామిగా వుండకూడా ముఖ్యమంత్రి ఆ నిర్ణయాన్ని గౌరవించక పోవటాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఎస్. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. జోషి చేసిన ప్రకటనను ముఖ్యమంత్రి దృష్టికి తేగా నేను ఆ గౌరవనీయుని సమాధానం చేయాలని శ్రీ జోషి చేసే ప్రయత్నం వల్ల వరితం ఇండబోదు అని శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

ఎస్ ఎస్.పి కోర్కెలు అంగీకరించకపోతే పదవీ దిగేందుకు మాసంలో శాసనసభా సమావేశంలో కాంగ్రెస్‌లో కలసి ఎస్. ఎస్ పి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేయగలదన్న శ్రీ జోషి ప్రకటనను ప్రస్తావిస్తూ తనకు ఈ విషయంలో ఎలాంటి భ్రాంతి లేదని అన్నారు.

శాసనసభ ఐక్యసంఘటన పక్షానికి చెందిన దేశీయులుంది సభ్యులు గట్టిగా పట్టుబట్టి వ్యవహరిస్తే ప్రభుత్వాన్ని కూలద్రోయగలరన్న విషయం కూడా తనకు తెలుసునని అన్నారు.

పదవుల కాలదన్నిన మంత్రులకు అభినందన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

భూమిశిస్తు రెమిషన్ బంటి ప్రజా సమస్యపై, అతి ధైర్యంగా పదవులను రాజీనామా లని సూచించింది.

గృహనిర్మాణానికి వనరులేమీ సులభ వినియోగంలో టట్టా వ్యాపారం, గుత్తదారులను అరికట్టాలని కోరింది.

అక్టోబరు 25 న కిరాణావర్తకుల హర్తాళ్

విజయవాడలో

విజయవాడ, అక్టోబరు 14

ఆహారకల్తి నిరోధకచట్టాన్ని ప్రభుత్వం అలజడిపుపుతున్న తీరు వక్రమార్గం లేదని నేడుజరిగిన విజయవాడ కాపీ అండ్ రిటెయిల్ కిరాణావర్తకుల సంఘం కార్యవర్గసమావేశం అభిప్రాయపడింది. అక్టోబరు 25న హర్తాళ్ జరపాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

కార్యవర్గ సమావేశం శ్రీ పువ్వాడ వెంకటేశ్వరు అధ్యక్షతన జరిగింది.

హర్తాళ్‌ను జయప్రదం చేయవలసిందిగా పట్టణంలోని యితర సంఘాలను కూడ కోరాలని ఆ సమావేశం నిర్ణయించింది.

వివిధ ప్రాంతాలలోని కిరాణా వర్తక సంఘాల ప్రతినిధుల సమావేశం తెనాలిలో జరుగుతుందని. ఆ సమావేశంలో రాష్ట్రవ్యాపితంగా తీసుకోదగు చర్యలను గురించి చర్చిస్తామని విజయవాడ సంఘం కార్యదర్శి శ్రీ కొణికేటి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

ఈ సమావేశం 29 మందితో ఒక కార్యవర్గాన్ని ఎన్నుకున్నది. (పి. వి.)

ఎస్సాం విద్యార్థుల నిరాహారదీక్ష

ఆహారపదార్థాల అధికధరలకు నిరసనగా

సిబ్రూగర్, అక్టోబర్ 15

తిండిగింజల కృత్రిమకొరతకు బాధ్యత వ్యాపారులలో ఒకవర్గమేనని అస్సాంముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. వారితో నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

వారం రోజుల నుండి 172 మంది విద్యార్థులు అధిక ధరలకు, తిండి గింజల కొరతకు నిరసనగా ఇక్కడ నిరాహారదీక్ష జరుపుతున్న సందర్భంగా వారం రోజులాగా ఆహార పరిస్థితి చక్కబడగలదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ రమేశ్‌చంద్ర బరూవా ఆహార పరిస్థితి నెరుగొనుటకు తిండి గింజలు ఎక్కువ సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని కోరే నిమిత్తం రేపు ఢిల్లీ వెళ్లారు.

బెంగాల్ ప్రభుత్వాన్ని ఐక్యంగా బలపర్చండి

రాష్ట్ర ప్రజానీకానికి బంగ్లాకాంగ్రెస్ మహాసభ విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 15

బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వానికి ఐక్యంగా పూర్తిసహకారం ఇవ్వవలసిందిగా రాష్ట్రపు బెంగాల్ ప్రజలకు బంగ్లా కాంగ్రెస్ రాష్ట్ర మహాసభ విజ్ఞప్తి చేసింది.

అనేక జైలైన అనేక వ్యతిరేక పరిస్థితుల వల్లనూ అభివృద్ధి నిరోధకుల దాడివల్లనూ, గత 7 నెలల ఎడపాలనలో ఐక్యసంఘటన ప్రభుత్వం చేయగలిగినంత కృషిని చేయలేకపోయిందనీ ఐక్యసంఘటన ఆమోదించిన 18 సూత్రాల కనీస కార్యక్రమాన్ని అమలుపర్చలేకపోయిందనీ, అయితే ఐక్యసంఘటన ప్రభుత్వం మిగిలి వుండలేదనీ, తనకు వీలైనంతలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందనీ, బంగ్లా కాంగ్రెసు తీర్మానంలో వుంది.

ఒక ప్రక్క మితవాద అభివృద్ధి నిరోధకుల సహాయంతో ప్రభుత్వాన్ని కూలద్రోయాలని కాంగ్రెసు ప్రయత్నిస్తుండగా, కొంతమంది అతివాద అభివృద్ధి కాముకులు ప్రభుత్వాన్ని చిక్కులలో పెడుతున్నారనీ ఐక్యసంఘటనలోని ఏపక్షం బలహీనపడినా మిగిలిన బలమైన కోపటానికి ప్రభుత్వాన్ని ఎనియోగించుకోజూస్తుందే మిగతా రాష్ట్రాలకు దానిని వ్యతిరేకించవలసినదనీ, బంగ్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సుశీల్ ధారా తన నివేదికలో తెలియజేశారు

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ అజయ్ ముఖర్జీ తన ఉపన్యాసంలో. ఐక్యసంఘటన ప్రభుత్వం 'పరిస్థితి కాలంగాలు కొనసాగుతుందని అన్నాడు. వివిధ సిద్ధాంత అభిప్రాయాలు గల విభిన్న పక్షాలలో ఏర్పడిన ఐక్యసంఘటన ప్రభుత్వంలో. ప్రభుత్వం ఎనిమిదవ మరియు అభిప్రాయ భేదాలు సహజమనీ చాలా సార్లు చిన్నా పెద్దా అభిప్రాయ భేదాలు వస్తాయనీ. ఈ సమస్యనే అటువంటి విభేదం ఒకటి పెద్ద సమస్య వచ్చినదని (అక్టోబరు 23 తేదీన) ముఖ్య రాజీనామా సమర్పించగలరని వచ్చిన సంక్షోభం) బంగ్లా ఎనిమిదవ సంప్రతిపక్షాలన్నారా. అభిప్రాయాలు మార్చిడి ద్వారా ఈ సంక్షోభాన్ని అధిగమించగలరనీ శ్రీ అజయ్ ముఖర్జీ తెలియజేశారు.

బారాకీలు క్రాంతిదళ్‌లో చేరే విషయమై కూడా బంగ్లాకాంగ్రెస్ ఒక తీర్మానం చేసింది

క్రాంతిదళ్‌లో బంగ్లా కాంగ్రెస్ విలీనం కావాలంటే క్రాంతిదళ్ నిర్మాణ వ్యవహారాలపై బంగ్లా కాంగ్రెసు పూర్తి అధికారం వుండాలనీ, ఇంకోసారి మహాసభను ముందు బంగ్లా కాంగ్రెస్ నుండి తప్పుకున్న వారికి క్రాంతిదళ్‌లో స్థానం వుండకూడదనీ క్రాంతిదళ్ పేరుతో దేశంలో తలెత్తిన వివిధ శక్తుల గొడుగు సంస్థలను రద్దుచేసే అధికారం బంగ్లా కాంగ్రెసుకు వుండాలనీ ఈ తీర్మానంలో వుంది. పార్టీ సమావేశంలో ఎన్నికచేయబడిన ఎనిమిదుమంది కార్యవర్గ సభ్యులు మిగతా వారికి ఇండోర్ సమావేశాలలో ప్రవేశం వుండకూడదని కూడా బంగ్లా కాంగ్రెస్ వరకు పెట్టింది.

నూతన కార్మిక విధానంపై శ్రీ సుశీల్ ధారా విజ్ఞప్తి

రాష్ట్ర కార్మికవర్గసంక్షేమం పారిశ్రామిక అభివృద్ధితో ముడిపడివుందనీ కార్మికవర్గ సంక్షేమంకోసం ఐక్యసంఘటన ప్రభుత్వం సకల ప్రయత్నాలు చేయాలనీ గత 7 నెలల ప్రభుత్వపాలనలో కార్మికులలో నిరుద్యోగం పెరిగిందనీ కార్మిక సంక్షేమం పారిశ్రామిక అభివృద్ధులతో జాతీయ మౌతన కార్మికవిధానాన్ని ఐక్యసంఘటన ప్రభుత్వం చేపట్టాలనీ శ్రీ సుశీల్‌ధారా మహాసభకు తెలియజేశారు.

ఐక్యసంఘటనలోని కొంతమంది అతివాద పక్షాలు 'ఘెరావ్' లను సమర్థించటం వలన కార్మిక కాంతికి కార్మిక ప్రయోజనాలకు భంగం కలుగుతున్నదనీ. కొత్త పరిశ్రమల స్థాపనను నిరుత్సాహ పరుస్తున్నదనీ ఆయన అన్నారు. పారిశ్రామిక శాంతిని వృద్ధిచేయటానికి ఐక్యసంఘటన ప్రభుత్వం కృషిచేయాలని ఆయన అన్నారు

ఇది ఇలా వుండగా బంగా కాంగ్రెసు నుండి విడిపోయిన కొంతమంది శాసన సభ్యులు. పశ్చిమబెంగాల్‌లో భారతీయ క్రాంతిదళ్ శాఖను నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు.

భారతీయ క్రాంతిదళ్‌ను ఒక శాఖగా తమపార్టీని రూపొందించి లేకపోతే ఒక ఇండిపెండెంట్. స్వంతపార్టీని స్థాపిస్తామనీ, బెంగాల్‌లో 'భారతీయ క్రాంతిదళ్' అన్న పేరుతో త్రాత్రగా ఏర్పాటు చేయబడిన పక్ష నాయకులు అభివృద్ధి కార్యాలయ మంత్రి శ్రీ జహాంగీర్ కబీర్ ప్రకటించాడు."

ఈ ఉపయం ప్రారంభమైన బంగ్లాకాంగ్రెస్ మహాసభకు తమ వారెవరూ వెళ్ళలేదని ఆయన తెలియజేశారు.

తమ సభ్యులను తల్కించదులైతే తమ పార్టీకి 'ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్‌పార్టీ' అన్న పేరుపెట్టుకుంటామని కూడా ఆయన తెలియజేశారు.

నూతన కార్మిక విధానంపై శ్రీ సుశీల్ ధారా విజ్ఞప్తి

రాష్ట్ర కార్మికవర్గసంక్షేమం పారిశ్రామిక అభివృద్ధితో ముడిపడివుందనీ కార్మికవర్గ సంక్షేమంకోసం ఐక్యసంఘటన ప్రభుత్వం సకల ప్రయత్నాలు చేయాలనీ గత 7 నెలల ప్రభుత్వపాలనలో కార్మికులలో నిరుద్యోగం పెరిగిందనీ కార్మిక సంక్షేమం పారిశ్రామిక అభివృద్ధులతో జాతీయ మౌతన కార్మికవిధానాన్ని ఐక్యసంఘటన ప్రభుత్వం చేపట్టాలనీ శ్రీ సుశీల్‌ధారా మహాసభకు తెలియజేశారు.

ఐక్యసంఘటనలోని కొంతమంది అతివాద పక్షాలు 'ఘెరావ్' లను సమర్థించటం వలన కార్మిక కాంతికి కార్మిక ప్రయోజనాలకు భంగం కలుగుతున్నదనీ. కొత్త పరిశ్రమల స్థాపనను నిరుత్సాహ పరుస్తున్నదనీ ఆయన అన్నారు. పారిశ్రామిక శాంతిని వృద్ధిచేయటానికి ఐక్యసంఘటన ప్రభుత్వం కృషిచేయాలని ఆయన అన్నారు

ఇది ఇలా వుండగా బంగా కాంగ్రెసు నుండి విడిపోయిన కొంతమంది శాసన సభ్యులు. పశ్చిమబెంగాల్‌లో భారతీయ క్రాంతిదళ్ శాఖను నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు.

భారతీయ క్రాంతిదళ్‌ను ఒక శాఖగా తమపార్టీని రూపొందించి లేకపోతే ఒక ఇండిపెండెంట్. స్వంతపార్టీని స్థాపిస్తామనీ, బెంగాల్‌లో 'భారతీయ క్రాంతిదళ్' అన్న పేరుతో త్రాత్రగా ఏర్పాటు చేయబడిన పక్ష నాయకులు అభివృద్ధి కార్యాలయ మంత్రి శ్రీ జహాంగీర్ కబీర్ ప్రకటించాడు."

ఈ ఉపయం ప్రారంభమైన బంగ్లాకాంగ్రెస్ మహాసభకు తమ వారెవరూ వెళ్ళలేదని ఆయన తెలియజేశారు.

తమ సభ్యులను తల్కించదులైతే తమ పార్టీకి 'ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్‌పార్టీ' అన్న పేరుపెట్టుకుంటామని కూడా ఆయన తెలియజేశారు.

అధికార కేంద్రీకరణ రాష్ట్రాల అభివృద్ధికి అవరోధం

ఈ పరిస్థితి నివారణకు రాష్ట్రాంగాన్ని సవరించాలని డి. యం. కె. సూచన

మద్రాసు, అక్టోబరు 16

కేంద్రప్రభుత్వం చేతిలో సర్వాధికారాలు కేంద్రీకరించబడి ఉండటం, వివిధరంగాలలో వాంఛించుతున్న మేరకు అభివృద్ధిని సాధించటానికి అవరోధమని. ద్రవిడమున్నేటకజగం జనరల్ కౌన్సిల్ ఆమోదించిన తీర్మానం స్పష్టంచేసింది. ఇది తమిళనాడు అనుభవమేగాక, మిగతా రాష్ట్రాల అనుభవం కూడానని జనరల్ కౌన్సిల్ పేర్కొన్నది

రెండు రోజులుగా జరిగిన జనరల్ సమావేశం నిన్నటితో ముగిసింది. కేంద్రం చేతిలో అధికార కేంద్రీకరణను నివారించడానికి వీలుగా రాష్ట్రాంగంలో మార్పులుతెచ్చే ఎమర్జెన్సీ ఎరిగిన జరపటానికి నిపుణుల కమిటీని నియమించాలని కౌన్సిల్ డిమాండ్ చేసింది.

తన ప్రకటనలు. చర్యలద్వారా. భాషా సమస్యపై కేంద్ర ప్రభుత్వం గందరగోళాన్ని. వైమనస్యాలను సృష్టించుతున్నదని విమర్శించింది. భాషాసమస్యపై విద్యార్థి లోకం ఆందోళనను దిగమింగి. పరిస్థితి మార్గం కనుగొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం యివ్వాలని కోరింది.

నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం. కేంద్రప్రభుత్వం అనుసరించుతున్న విధానమే కారణమని అన్నది. కేంద్ర ప్రభుత్వం అవలంబించుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను మార్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వంతో సహకరించవలసిందిగా తమిళనాడు ప్రజలను విజ్ఞప్తి చేసింది.

డి. యమ్. కె. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పాటిస్తున్న అనవ్యక్తర విధానాలను నిరసించింది. కాంగ్రెస్ వాదం విధ్వంసకారాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనిన రాష్ట్రప్రజలకు యదార్థాలను వివరించటంలో డి. యమ్. కె కార్యకర్తల సహకారాన్ని పంచుకు ప్రభుత్వం కోరింది

రాష్ట్రంలో శాంతిభద్రతలు కొరవడ్డాయని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిరస్కరించిన రాష్ట్ర ప్రజలను అభినందించింది.

సింహళంనుంచి వచ్చే తమిళ ప్రజానీకం పునరావాస కార్యక్రమాన్ని రాష్ట్రానికి అప్పగించి కేంద్ర ప్రభుత్వం తగు ఆర్థిక సహాయం చేయాలని కోరింది.

సిటీబస్ పర్మిట్లకై టాక్సీడ్రైవర్ల సొసైటీ అభ్యర్థన

విజయవాడ, అక్టోబరు 15

విజయవాడ టాక్సీడ్రైవర్ల కో ఆపరేటివ్ సొసైటీ పురోగతి సంతృప్తికరంగా నడుపుటకు, సొసైటీలోని కార్మికుల జీవన ప్రమాణాన్ని పెంచేందుకుగాను సొసైటీకి సిటీ బస్ రూటుల్నిట్లు యిచ్చి ప్రోత్సహించాలని సొసైటీ అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణ నేడిక్కడ ఎత్తా గోష్ఠిలో అధికార్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ సొసైటీ 3 యేండ్ల క్రితం 10 టాక్సీలతో ప్రారంభమైందని. సొసైటీ పాలనం చేపట్టినప్పుడు ప్రభుత్వం రు 1, 97, 000 పనాల్ని యిచ్చిందని ఆయన అన్నారు.

ఇక్కడ పని చేస్తున్న ప్రతి కార్మికుడు వారానికి కనీసం మూలంగా సొసైటీ దినదినాభివృద్ధి గాంచుతున్నది. ఈ నాలుగేళ్లలో రు 150 లు. క్లీనరుకు రు 67-50లు మెకానిక్ కు 155లు వేతనంగా యిస్

విశాలాంధ్ర

సంజీవరెడ్డి ఉపదేశం

"శాసన సభ్యులు పార్టీలు మార్చడం ప్రజాస్వామికానికే ప్రమాదం. సకాలంలో నిరోధించకపోతే తీవ్ర దుష్ఫలితాలు కలుగుతాయి"

ఆంటూ లోకసభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి ఢిల్లీలో జరిగిన శాసన సభల స్పీకర్ల, శాసన మండలుల అధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభించుతూ చెప్పారు. రాజకీయాలు కేవలం బూటకపైనవిగా మారుతున్నాయని. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ప్రజలకు సడలిపోతున్నదని కూడ బాధను వ్యక్తపరిచారు.

ఎన్నికలలో ఒక పార్టీ తరపున ఎన్నుకోబడి, తదనంతరం మరో పార్టీకి మారడం నిజంగా తమకు ఓటిచ్చి గెలిపించిన ప్రజలను మోసపుచ్చడమే కాగలదు. ఐతే, మొట్టమొదటిసారి జనరల్ ఎన్నికల అనంతరం ఈదుస్సాంప్రదాయాన్ని ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వమే ప్రారంభించింది. ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీకి వ్యతిరేకంగా పోటీచేసి గెలిచిన కిసాన్ మజ్దూర్ పార్టీ శాసన సభ్యులను, ఇండిపెండెంటులను కలుపుకొని రాజగోపాలాచారి నాయకత్వాన మంత్రివర్గాన్ని కాంగ్రెసు పార్టీయే ఏర్పరచింది.

ఆంధ్ర రాష్ట్రం అవతరణానంతరం కూడ ఇలాంటి తతంగాన్నే కాంగ్రెసు పార్టీ జరిపింది. తాము గద్దె ఎక్కడానికి ఇండిపెండెంటులను తమ పార్టీలో చేర్చుకోవడం, ఇతర పార్టీలను లీనం చేసుకోవడం కాంగ్రెసు నాయకమ్మన్యులకు పరిపాటిగా వుంది. అలాగే ఇరవై సంవత్సరాలుగా రాష్ట్రాలలో తమ అధికారాన్ని కాంగ్రెసు పార్టీ కాపాడుకుంటూ వచ్చింది.

ఐతే, ఈ దపా జనరల్ ఎన్నికల అనంతరం కాంగ్రెసుపార్టీ సుస్థిరాధికారం బద్దలయింది. ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీ మెజారిటీని కోల్పోయింది. ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీ దెబ్బ తిన్నాక, ఆ పార్టీ నుండి కొందరు శాసనసభ్యులు చీలిపోవడం, ఇతర పార్టీలతో కలసి మంత్రివర్గాలను ఏర్పరచడం కాంగ్రెసు అధినేతలకు బాధాకరంగా వుంది

గురివిందగింజ తన క్రింద నలుపు ఎరుగని చందంగా పార్టీలు మారుతున్న వారిపై ప్రజాస్వామ్య ఉపదేశాలను కాంగ్రెసు పెద్దలు ఆయాచితంగా వర్షించుతున్నారు "నీవు నేర్చిన విద్యయే నీర జాక్షఅన్న" చందంగా లోగడ సంజీవరెడ్డిగారికి స్వీయప్రవర్తనను గుర్తుచేస్తే శ్రీవారు నోరు మెదిపేందుకు నైతికహక్కు వైతంలేదు.

ఎన్నికల్లో ప్రజల కిచ్చిన వాగ్దానాలను, తీయనికబుర్లను ఇరవై సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ఈషణ్మాత్రం కూడ కాంగ్రెసు మంత్రులు అమలు జరుపలేదు భూసంస్కరణల వాగ్దానం గాలిలో కలిసిపోయింది. సమాజంలోని ఆర్థిక హెచ్చుతగ్గులను తొలగించి పంచేమ రాజ్యాన్ని స్థాపించే లక్ష్యం ఏమైంది?

జాతి యావత్తు చెమటోడ్చి సృష్టించిన సంపదను దోచుకుని కొలదిమంది ధనికులు మరింత ధనికులయ్యారు దేశ ప్రజలలో నగానికిపైగా తలకు రోజుకు ముప్పావలా ఆదాయమైనా లేకుండా అధిక ధరలవల్ల ఆకలి తీరకుండా దుర్భర దారిద్ర్యం అనుభవించుతున్నారు

స్పీకర్ మహాశయా! ఇదంతా ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమేగదా! ఎన్నికల్లో చేసే వాగ్దానాలను అమలుజరుపక పోవడం ప్రజలను మోసంచేయడం గాదా?

భువనేశ్వర్ కాంగ్రెసులో బ్యాంకులపై సోషల్ కంట్రోలును, జనరల్ ఇన్సూరెన్సు జాతీయకరణ, పట్టణాల్లోనిఆస్తులకు పరిమితులను ఏర్పరుస్తామని కాంగ్రెసునాయకత్వం చేసినవాగ్దానాలు ఏమయ్యాయి? నాల్గవ జనరల్ ఎన్నికల్లో పరాభవం పొందాక, జయపూరు సమావేశంలో రూపొందించిన దళసూత్ర ప్రణాళిక గతి ఏమయింది?

ఇలా ఇరవై సంవత్సరాలుగా చేస్తున్న వాగ్దాన భంగాలవల్లనే ప్రజాస్వామ్యం యెడల ప్రజలకు విశ్వాసం సడలుతున్నది. అందుకు ప్రధాన బాధ్యత కాంగ్రెసుపార్టీ అధినేతలపైనే వుంది

ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలు జరుపని పార్టీలను, శాసన సభ్యులను వెనక్కు పిలిపించే హక్కు ఓటర్లకు వుండాలి. అపుడే దగాకోర్లకు తగిన శాస్తి జరుగుతుంది. ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం బలపడుతుంది

ఆయా పార్టీలకు ప్రజలిచ్చే ఓట్ల నిష్పత్తినిబట్టి శాసనసభ్యులను ఎంచుకునే దామాషా ప్రాతినిధ్య పద్ధతిని ఎన్నికల్లో ప్రవేశపెట్టాలి తద్వారా ధనికులు డబ్బిచ్చి ఓట్లు కాజేసే దుష్టవిధానానికి అస్కారముండదు. ఆయా పార్టీల రాజకీయ పాలసీలకు ఓటర్లు తమ ఆమోదాన్ని తెలపాలని వుంటుంది ఎన్నికల అనంతరం శాసన సభ్యులు పార్టీలు మార్చేందుకు అవకాశముండదు

పై రెండు సూత్రాలే భారత ప్రజాస్వామ్యానికి పుష్టిని చేకూర్చుతాయి ఇందుకు అంగీకరించినపుడే కాంగ్రెసు నాయకత్వం నిజాయితీ రుజువవుతుంది. అందుకంగీకరించక ప్రజాస్వామ్య సూత్రాలను గురించి వారుచెప్పే నీతులన్నీ కేవలం ఇరవై సంవత్సరాలుగా వారు చేస్తున్న ఎన్నికల వాగ్దానాలవంటి టక్కరి కబుర్లుగా మాత్రమే ప్రజలు ఎంచుతారు.

ముంగండ మహిళ వితరణ

అంబాజీపేట, అక్టోబరు 14

తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట తాలూకా, ముంగండ గ్రామానికి చెందిన శ్రీమతి వేమన వెంకట లక్ష్మమ్మగారు గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు "గడప దీపాలను" పంపిణీ జరిగింది. (వి. వి.)

ఊడమూడి సర్పంచ్ ఎన్నిక

అంబాజీపేట, అక్టోబరు 14

కొత్తపేట తాలూకా ఊడమూడి గ్రామ పంచాయతీకి గతనెల 20 వ తారీఖున జరిగిన ఉప ఎన్నికలో సర్పంచ్‌గా శ్రీ అల్లూరి వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (వి. వి.)

రాజమండ్రిలో శ్రీ వావిలాల షష్టిపూర్తిసభ

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, అక్టోబరు 15

ఆంధ్రకేసరి యువజన సమితి తరపున అక్టోబరు 12 వ తేదీ సాయంత్రం శ్రీ ఎం. ఎస్. అయ్యర్ అధ్యక్షతన ప్రజాసాయకులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య షష్టిపూర్తి సభ జరిగింది.

శాసన సభ్యులుగానూ, విద్యార్థి ప్రజా నాయకులుగా శ్రీ వావిలాల చేసిన సేవలను శ్రీ కె. వి. సుబ్బారావు కొనియాడారు శ్రీమతి ఎ. సూర్యనారాయణమ్మ శ్రీ వావిలాల కార్యదక్షతను ప్రస్తుతించారు.

మదురై తీర్మానాల పరిశీలన

ప్రపంచ కమ్యూనిస్టు సాధారణ పంథా పై మార్క్సిస్టులదాడి

శ్రీ మొహిత్ సేన్

మార్క్సిస్టు పార్టీలకు తమ మదురై సమావేశంలో సిద్ధాంతిక విచారణలకు ఆమోదించిన తీర్మానంలో అడుగడుగునా, పూర్తిగా దారలా అవుతుంటే విషయాలు మూడు. ఒకటి విప్లవోద్యమంవల్ల వారి తిరుగులేని పట్టుదల; రెండవది పరిణత వాద సిద్ధాంతాన్ని వక్రీకరించడం; మూడవ అంశం అత్యధికమైన సోవియట్ వ్యతిరేకత. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాదులపట్ల తీవ్ర ద్వేషభావమూను, మావిల గారడీతో, భాషా చాతుర్యంతో ఎంతగా కప్పిపుచ్చుకుందామని ప్రయత్నించినా, వారి తీర్మానంలో మూడు అంశాలూ యిట్టే కన్పిస్తూ వున్నవి.

పరివాదం, పరిణామ సిద్ధాంతం, సోవియట్ వ్యతిరేకత మూడూ త్రయమే ఆ తీర్మానానికి ప్రాతిపదిక, ఈ సైద్ధాంతిక ప్రాతిపదికే వారిని విప్లవోద్యమైన మావో యిజం విచారాల ముందు పూర్వ ప్రాంతంగానిస్తున్నది. తమ పద్ధతుల్ని మార్చుకోవలసిందిగా వీరు వారికిచేసే విజ్ఞప్తులూ. తమ మావో భక్తిని చాటుకోనేందుకు, తమ నిజాయితీని చాటుకొనేందుకు పాత కాలపు కమ్యూనిస్టు వాసన వద్ద వెళ్లగక్కే గుప్తి ద్వేషమూ, హాస్యాస్పదంగా అనిపిస్తుంది.

"మనం యీనాడు నివసిస్తున్నది తప్పనివరిగా నవ శకమే" అని వారు తమ తీర్మానంలో పంటూ సత్యంగా రాసుకున్నారు గదా. ఇక పరివాద ఎమిటి అని ఎవరన్నా అడగొచ్చు. వారూ, లాంఛన ప్రాయంగా ఆ సూత్రీకరణను కాగితంమీద పెట్టినప్పటికీ, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం వ్యూహాన్ని ఎత్తుగడలను గురించి చెప్పవలసి వచ్చినప్పటికీ, వారి మీద యావత్తకర ప్రభావాన్ని నివరించాల్సివచ్చినప్పటికీ, వారి పరివాదం బుద్ధి జీవులకు అర్థంకాకపోతుంది. వ్యూహాన్ని, ఎత్తుగడలనూ, ఏ కొత్త మార్పుకోవలసి వచ్చినా అదేదో మోసపూర్వ మనుకున్నప్పుడు యిక ఆ సూత్రీకరణవల్ల ఒనగూడే ప్రయోజనం ఏమి వుంటుంది.

సవరించబడిన వారి మదురై తీర్మానంలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల ప్రకటనకూ, సోవియట్ మెంటుకు కల్పించివున్నదని మాటమాత్రమన్నా లేదంటే, అందుకు యావత్కాలక్రమంలోనూ అశ్చర్య పడవలసినదేలేదు. తత్ఫలితంగా ఎవిడ్డైనా ఆ రెండు దాన్యమెంటులనూ తిరస్కరించడం వారి మదురై తీర్మానం సారాంశం.

ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట శక్తుల విజ్ఞాయకత్వాన గురించి 1960 నాటి మాస్కో ప్రకటనలోని మౌలిక సూత్రీకరణ గురించిన వీరి తీర్మానంలో ఎక్కడా లేనే లేదనేది గమనార్హం.

పెద్దబడిదారీ వ్యవస్థ సార్వత్రిక సంక్షోభం గురించి మాస్కో (1960) ప్రకటనలోని అంశం పైనకూడాతన తీర్మానం మూగనోయిబట్టి పూరకంది.

బలాబలాల్లో మార్పు

సామ్రాజ్యవాద శక్తుల, వారి వ్యతిరేక శక్తుల బలాబలాలలో కల్పినమార్పే మన నవశకంలోని గుణాత్మకమైన మార్పు. అదే అందులోని నవ్యత. 1918 నాటి లెనిన్ వివరించిన దశకూ నేటి దశకు మధ్యనున్న యీ గుణాత్మక వ్యత్యాసం అత్యంత ప్రధానమైంది.

సవ్యతను గుర్తించక విచారణంతటయినదే పరివాదంలోని విశేషం. అదే మదురై తీర్మానం అంతటా కనిపిస్తుంది.

ప్రపంచ యుద్ధాలు అనివార్యం కావు అంటున్నారంటే, అందుకు కారణం యీనవశక వ్యతిరేకమే తప్ప. సామ్రాజ్యవాద రీతిగ స్వభావం తరిగిపోయి నందువలన కాదు మన మేనాడు చెబుతున్నదల్లా ఏమిటి అంటే, యీ నవశకంలో ప్రపంచ యుద్ధం అనివార్యం కాదనీ, దానిని నిరోధించవచ్చునని మాత్రమే.

"ఒక ప్రత్యేక యుద్ధాన్ని లేదా అత్యంత విధ్వంసకరమైన సాంకేతిక సాధనాలతో జరిగే ఒక రకపు యుద్ధంగానుండా చేయవచ్చు: దానిని నివారించవచ్చు: లేదా దానిని వాయిదా ఎడేలా చేయవచ్చు. ఆ మేరకు శాంతిని రక్షించవచ్చు అందుకు అవకాశముంది అని మదురై తీర్మానం చెబుతోంది. "నివారణ". "వాయిదావేయడం" అనే రెండు పదప్రయోగాలు విరుద్ధమైన అభిప్రాయాలను అతవరచిన ఆ తీర్మానం తీరు గమనార్హం.

అన్ని రకాల యుద్ధాలు దశ ముగిసిపోయిందనీ, యిక యుద్ధాలనే వుండవనీ ఎవరో సూత్రీకరించినట్లు కల్పించుకుని, యీ తీర్మానం వారిమీద విసురుతుకుంది. ప్రపంచ యుద్ధాన్ని నివారించవచ్చునని సూత్రీకరణతో కమ్యూనిస్టు ఉద్యమం పని చేయవచ్చునని వివరించాలి యీ తీర్మానం నిష్కర్షగా చెప్పదు.

యుద్ధం అనివార్యమా?

కీలకమైన యీ అంశాన్ని తిరస్కరించినందువల్లనే వారు చైనావారి దోషాలను వాడవలసివచ్చింది ఏకరువు పెట్టి గగ్గోలు పెడుతున్నారు. పార్శ్వ త్రికి నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం, అణ్వస్త్ర వ్యాప్తినివారణ, అణ్వస్త్రాల విధ్వంసకరాలంటి అన్ని అంశాల గురించి వారు యదేచ్ఛగా పెకింగ్‌వారినలు వల్లింపగల్గుతున్నారు.

అన్ని సంవత్సరాల తరువాత ఎన్నో తర్కాల తర్వాత ఇక్కడ కూడా యుద్ధం అనివార్యం అవునా కాదా అనే కీలకమైన సమస్యకు వారికి సమాధానం లభించనే లేదు. వారి అభిప్రాయ నిత్య తొలగనే లేదు.

శాంతియుత సహజీవనం

ఇక శాంతియుత సహజీవనం. శాంతియుత పోటీ అనే అంశం విషయంలో గూడా వారు చైనా వారినే అనుగమిస్తున్నారు. అణ్వస్త్రాల అవిష్కరణతో ప్రపంచ యుద్ధం అంటే అపూర్వమైన విపత్తు అనేయల్లార్థాన్ని వారు గుర్తించక పోవడం మానవజాతి పతనం నాశనం అవుతుందనా, భూగోళంలోని గణనీయమైన భాగం, జీవ తాలూకికి వినాశనమే కాకుండా పోయినా పరవాలేదనీ మావో అభిప్రాయాన్ని వీరు అమోదిస్తున్నట్లు కన్పిస్తుంది. "యుద్ధం శాంతి అనేవి అత్యంత ప్రాముఖ్యత గల సమస్య." లేదా "శాంతి పోరాటాన్ని కమ్యూనిస్టు పార్టీలు తమ ప్రధాన కర్తవ్యంగా ఎంచుకుంటాయి" అనే మావో ప్రకటన (1960) లోని అంశాల విషయం వారికి బొత్తిగా పట్టింపు లేదు.

సోషలిస్టు దేశాల విదేశాంగ విధానం, సోషలిస్టు పెట్టుబడిదారీ దేశాల మధ్య శాంతియుత సహజీవనం, అర్థిక రంగంలో పోటీ అనే లెనిన్ సూత్రీకరణ మీద ఆధారపడి వుంటుందనీ, యుద్ధ నివారణ, శాంతి యుత సహజీవనాలను గురించి అడగాలనూ, యుద్ధ ప్రమాదాన్ని తగ్గించవ అంతా చేయవలసిందిగా కమ్యూనిస్టులు ప్రజల మధ్య నిర్విరామంగా పనిచేయవలసి వుంటుందనీ, కాల్పనిక సోషలిజానికి అవకాశాలంగా వుంటుంది. సోషలిజానికి శాంతి సమ్యుక్తమైన దోహదకారి అనీ మావో ప్రకటన నొక్కి చెప్పిన అంశాల గురించిన పూసీ వారి తీర్మానంలో లేకపోవడం కూడా గమనించాలి.

శాంతియుత సహజీవనానికి వారిస్తున్న వివరణ గమనించండి "అది ఒక విధానం." సోషలిస్టు రాజ్యం ఆ విధానాన్ని, తాను అర్థికంగానూ, రాజకీయంగానూ, బలం సంపాదించుకునేందుకు, సామ్రాజ్యవాద దుష్టశక్తులను ఇబ్బందిపడేలా ఎదుర్కొనే ఉండుకూ, ప్రపంచ సామ్రాజ్యవాదులను నిర్జించేందుకు సక్రమంగా వినియోగించుకోవాలి అని వారి తీర్మానం చెబుతోంది.

యుద్ధాన్ని నివారించడం సాధ్యంకాదు. అందుకని అలించిన విధానాన్ని వినియోగించుకుని సోషలిస్టు దేశాలు యుద్ధానికి సిద్ధంకావాలి. ఆ యుద్ధంలో సామ్రాజ్యవాదాన్ని నిరించాలి. ఇదీ వారి తీర్మానపు తాత్పర్యం.

ప్రపంచ విప్లవోద్యమానికి సోషలిస్టు కేంద్రం తీసుకునవలసిందల్లా తమ "నాయక శక్తిని ప్రయోగించి". "ప్రత్యక్షంగా పైరికత్యం కల్పించుకోవ" తోడ్పడడమే అనేది వారి వాదన.

శాంతియుత సహజీవన మంటే, సామ్రాజ్యవాద దురాక్రమణ సమాధానాన్ని గమనించకుండా ప్రజా శక్తులను సిద్ధపరచడమే అనీ, సామ్రాజ్యవాదులను వంత్ర పి వరచి, ప్రపంచ శ్రామిక విప్లవ శక్తులను నిరాయుధం గావించడమేనని వీరి యీ తీర్మానం గేలి చేస్తున్నది.

'శాంతియుత సహజీవనం' గురించి చైనా విధానాలు మిక్కిలి విప్లవాత్మకమైనవని వీరు మాటల్లో చెప్పినా భారత దేశం మీద, చైనా జరిపిన 'సైనిక దుర్యం' దాని 'విప్లవాత్మక' విదేశాంగవిధానం మార్క్సిస్టులను కూడా గందరగోళ పర్చింది.

చైనా విధానాలను బహిరంగంగా వారువిమర్శించాల్సి వచ్చింది మార్క్సిస్టులకు ఇష్టం లేకపోయినా భారత అర్థిక అభివృద్ధికి సోవియట్ దోహదం చేసేందన్న విషయాన్ని వప్పుకోవాల్సివచ్చింది.

జతే సామ్రాజ్యవాదంతో సోవియట్ రాజీపడుతున్నదని చైనా విమర్శ సంగతేమిటి? ఈ విషయం మీద వారెలెనిన్‌కు, అతివాదులనూ, వారిని మావోట్రాట్‌స్కీకి

(మిగతా 6 వ పేజీలో)

కమ్యూనిసు నాయకునిపై పోలీసు దురాగతం

దేవరకొండ తాలూకా కమ్యూనిస్టు సమితి ఖండన

దేవరకొండ, అక్టోబరు 15

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి సత్యనారు శ్రీ కి. మోహనరెడ్డి ఈనెల 15 వ తేదీన దేవరకొండవచ్చి మరునాడు ఇంటికి తిరిగి వెళ్ళుతూ కుర్మెడు అన్న స్టేజీ వద్ద దిగడంతోనే తక్కువర్లి పోలీస్ కాన్స్టేబుల్ పురుల్ అనువాడు శ్రీ మోహన్ రెడ్డిని ఇంటజూరుకు తిరుగకూ ప్రైవిరోట్టారు.

ఈ పోలీసు తీరును ఖండిస్తూ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి సత్యనారు తరపున కార్యదర్శి శ్రీ వి. రామకర్ష ఇలా ప్రకటిస్తున్నారు.

ఈ విధ్య మధ్యనల్లమంచిపోటీ తగాలా వంకర్యంలో పోలీసుల తర్కల విజ్ఞప్తిపై పోలీసు ఇన్ స్పెక్టరు జనరల్ అంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయబడింది.

పెద్దపెంబర్తి 8 వ తేదీన రి. బ. శ్రీ వచ్చి ఎదారణ జరిపించి నెర్మాత, ఆ పోలీసు కానిస్టేబుల్‌ను అదిలి చేశారు. అందుకుగాను కక్షతో 'నాపై పగ్యాడు చేసి నన్ను జిలిపి చేయిస్తావా' అని నానాబూతులు తిడుతూ పురుల్ శ్రీ మోహన్‌రెడ్డిని కొట్టాడు. మరో కానిస్టేబుల్ చెప్పిన వినకుండా మూర్ఖంగా ఈ దాడి చేశాడు.

కావున తక్షణ పోలీసు అధికారి తక్షణమే ఆ గ్రామానికి వెళ్ళి విచారణ జరిపి ఆ పోలీసు కానిస్టేబుల్‌ను తక్షణం సస్పెండ్ చేయవలసినదిగా కోరుతున్నాను.

ముసలికిపల్లి సర్పంచ్ ప్రమాణ స్వీకారం

అంబాజీపేట, అక్టోబరు 14

తూర్పుగోదావరిజిల్లా పి. గన్నవరం సమితి ఈనెల 9 వ తేదీన జరిగిన సమావేశంలో ముసలికిపల్లి పంచాయితీ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికయిన శ్రీ ఎమ్ కామేశ్వర రావుచే ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమావేశంలో నగరం, రాజోలు సమితి అభివృద్ధి పథకాల శాసన సభ్యులకు సన్మానం జరిగింది. (వి. వి.)

ఆహార కొరత నివారణకు వ్యవసాయ కార్మికుల చేయూత

వరంగల్ తాలూకాలో 200 ఎకరాలు; బంజరు సాగు పట్టాలకై డిమాండ్

వరంగల్, అక్టోబరు 15

పెదవడ్లపూడిలో జరిగిన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ పిలుపు ననుసరించి వరంగల్ తాలూకాలో 200 ఎకరాలకు పైగా బంజరు భూమిని వ్యవసాయ కార్మికులు సాగులోనికి తెచ్చారు ఆ భూములకు తక్షణం పట్టాలు యివ్వవలసిందిగా డిమాండ్‌చేస్తూ దరఖాస్తులు దాఖలు పరిచారు

వరంగల్ తాలూకా జాటికాయల గ్రామంలో సర్వేనంబరు 691 లో 107 ఎకరాల బంజరాయి భూమిని వ్యవసాయ కార్మికులు సాగులోకి తీసుకురావడంజరిగింది. ఈ భూమి ఇంతకాలం ఎవరూ సుస్థిరంకాకుండా పడావుగా పడివున్నది. ఇప్పుడు కొందరు హరిజనులు, పారీలు, మాదిగవాండ్రు కలసి ఆ నేలను సాగుచేశారు. సక్రమైన తహసీల్దారుకు దరఖాస్తులు పెట్టుకున్నారు.

పామునూరులో

వరంగల్ తాలూకా పామునూరు గ్రామంలో సర్వేనంబరు 194లో బాల్దేవెంకయ్య 1 ఎకరం బాల్దేలింగయ్య 1½ యకరము, బాల్దే చిన్న ఏల్లయ్య 1 ఎకరం, బాలే పోశలయ్య 1 ఎకరము, మరికొందరు మరో 18 ఎకరాలవరకు సాగుచేస్తున్నారు. మరో 8 మంది 13 ఎకరాల భూమిని సాగులోనికి తెచ్చారు. మరికొంత బంజరు భూమిని సాగులోకి తీసుకొనుటకు కృషి జరుగుతున్నది.

కక్కిరాలపెల్లిలో

వరంగల్ తాలూకా కక్కిరాలపెల్లి గ్రామంలోని 5565 సర్వే నంబరులో ధాన్యపు తిప్పి 6 ఎకరముల భూమిని 100 మంది హరిజనులు కలిసి సాగు చేసుకొంటున్నారు. ఈ బంజరాయి భూమి యిది వరకు దీని పక్కన భూమిగా వుండేది. ఈ భూమి గ్రామ పంచాయితీకి పైన్ పెర్సెంటేజ్ కేటాయింపు కింద్రపు కలెక్టర్ పోతన్నల నాయకత్వంక్రింద సాగులోకితీసుకుని జరిగింది. మరో 14 ఎకరాల భూమిని పట్టాలివ్వండి సాగుచేస్తున్నారు.

నమిరిగొండ, తీగరపు రాజపరము, మీకొండ, జాటికొండ, పుట్టగల్, తిమ్మయ్యపేటల తదితర గ్రామాలలోని బంజరు సాగుకొల్లు మనంపటిక కృషితో పట్టాల సాధనకై కృషి చేయాలని వరంగల్ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

ప్రజావ్యతిరేక శక్తులకు లొంగక, భూస్వాముల కుట్రలకూ, కుతంత్రాలకూ జంకక అనుంతర దీక్షతో నమ్మకం పోరాటం నడవంది. సంబంధులలో హైదరాబాదులో జరిగే కురిపంపులో పాల్గొని బంజరుపట్టాలు సాధనం లభించేలా చేయడం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిస్తున్నది.

"క్షేత్రయ్య పదాభినయముల పోటీలు"

మొవ్వ, అక్టోబరు 16

క్షేత్రయ్య కళా సమితి, బాలికోత్సవ సమితి, కృష్ణాజిల్లా మొవ్వ గ్రామంలో 8.1.1965 తేదీ నుండి జరుపుటకు కార్యక్రమం నిర్ణయించినది. ఈ సందర్భంలో "క్షేత్రయ్య పదాభినయముల పోటీలు (ఆసేతు హిమాచలం ప్రాంతపు) నిర్వహించుటకు బహుమతులు ప్రకటించుట. మరియు ఇట 1.12.87 వ తేదీ లోగా నెల్లూరు క్షేత్రయ్య కళా సమితి, మొవ్వ, కృష్ణాజిల్లా అను చిరునామా పంపవలెను. ఇతర వివరములను నిర్వాహకుల ద్వారా తెలుసుకొని వచ్చును.

కంచరపాలెంలో లాల్ బహదూర్ గ్రంథాలయం

శ్రీకారోత్సవం

విశాఖపట్నం, అక్టోబరు 14

విశాఖపట్నంలో ఒక ప్రాంతమయిన కంచరపాలెంలో స్థానికయువకుడు శ్రీ బూరా రామిరెడ్డి అధ్యక్షతన శ్రీ లాల్‌బహదూర్ గ్రంథాలయమును యేర్పరిచారు. కార్మికులు మెచ్చుకునే విధంగా వివరించే ప్రాంతంలో యీ గ్రంథాలయం యేర్పరచడానికి పేదలైన యువకులు ముందుకొచ్చారు. ఈ గ్రంథాలయానికి దస్తూరాకనుయువకులేర్పరిచారు. ఈనెలలో 26 వ తేదీన స్థానిక పార్లమెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రారంభోత్సవం చేశారు. రాజ్యసభ సభ్యులు, కమ్యూనిస్టు, కార్మిక నాయకులు అయిన శ్రీ యం. వి. భద్రం, శ్రీ యం. భద్రమూర్తి కార్మికులు కూడా యీ ప్రారంభోత్సవానికి హాజరైనారు. శ్రీయుతులు విశ్వనాథం, భద్రం, రుద్రమూర్తి కార్మికులు తమ ప్రసంగాలలో గ్రంథాలయ అభివృద్ధిని కాంక్షిస్తూ, యువకుల ఉత్సాహాన్ని ప్రస్తుతించారు. శ్రీ రామిరెడ్డి వందన సమర్పణ చేశారు. (వి. వి.)

రాజమండ్రిలో ఎటుంబ నియంత్రణపై గోష్ఠి

ఆంధ్ర కేసరి యువజన సమితి ఆధ్వర్యాన రాజమండ్రిలో ఇటీవల వక్కణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కె. ఎస్. ప్రకాశరావు అధ్యక్షతన "కుటుంబ నియంత్రణ" సమస్యపై గోష్ఠి జరిగింది.

సమితి కార్యదర్శి శ్రీ ఎస్. రామారావు స్వాగతం చెప్పి విషయాన్ని వివరించారు.

సమితి అధ్యక్షులు శ్రీ ముదుకుంటి నరసింహారావు (తంబి) సమితి విధ్యుక్తధర్మాన్ని కార్యక్రమాలను వివరించారు.

ఈ సభలో డా. పి. కృష్ణమూర్తి, ఎం.బి.బి.ఎస్. ఎల్.ఎం.పి. ఎం.ఎస్. ఎల్.ఎం.పి. ఎల్.ఎం.పి. శ్రీ చందూలాల్ సంధి శ్రీనివాస్, స్థానిక ప్రముఖ వకీలు అయిన శ్రీ పి. రామారావు, సీనియర్ న్యాయవాది శ్రీ ఎం. రామారావు, శ్రీ ఎం.బి.బి.ఎస్. శ్రీ వరదా ప్రసాదరావు, శ్రీ ఎం.బి.బి.ఎస్. శ్రీ వి. రామారావు ఉపన్యసించారు. (ప్రకటన) (వి.వి.)

రాజమండ్రిలో ఉద్యోగ కార్మికుల సమావేశం

పశ్చిమగోదావరి, అక్టోబరు 14

గుంటూరుజిల్లా పశ్చిమగోదావరి తాలూకా కంకణాలపల్లి గ్రామ వ్యవసాయ కార్మికుల సమావేశం అక్టోబరు 6 వ తేదీన శ్రీ కెడబోయిన గారెలు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి చుట్టుప్రక్కల కార్మికులు హాజరైనారు.

గ్రామంలో రెండెకరాల పంజరు 75 యకరములు గత 15 సంవత్సరాలుగా పైనుండి సాగు పడుతున్నారు. వారికి ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు. సుమారు 48 యకరాల భూమి సమీప పొలాలచేతలయినుండి శ్రీ గారెలు పిలిపించారు.

తదనంతరం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి పోలూరి భాయమ్మ మాట్లాడుతూ గత 28 వరకు కాంగ్రెస్ పభుత్వాలలో మోసపోయిం, ప్రతిరోజు దేశంలో జరిగిన వ్యవసాయ కార్మిక పోరాటాలను గురించి, పెదవడ్లపూడి మహాసభ తీర్మానాలు, జిల్లా, తాలూకాలో నేడుజరుగుచున్న బంజరు పోరాటాల గురించి వివరించారు. దేశ అభ్యుదయానికి జీవకర్రలాంటి వ్యవసాయ కార్మిక పోరాటాలను మన సంఘ పటిష్టతతో ముందుకు తీసుకు పోవాలని, ఈ నాడు దేశంలో యేర్పడ్డ ఆహారకొరత తీరాలంటే భూమి సాగు చేయవలసిన అవసరం యెంతైనా వున్నదని ఉద్బోధించారు.

తదనంతరం ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు. 1. నాగార్జునసాగర తుదిదశ్చు పేర బంజరు భూములను స్వాధీనం యివ్వాలనే ప్రభుత్వ నిర్ణయ ప్రత్యేక ప్రత్యేకత్వాలను రద్దుచేసి, వెంటనే పట్టాలు పంపాలని చేయాలి. 2. తక్షణ కూలి పెంచ డల్లాన్ని నివారించి గిట్టుబాటు రేటు ఇవ్వాలి. 3. ప్రతి గ్రామంలో పాక పిలేపు పెట్టాలి.

పెదపాడు తాలూకాలో రుణాల వసూళ్ళు తక్షణం ఆపాలి

ఆర్. డి. ఓ. కు కమ్యూనిస్టుపార్టీ రైతుసంఘం. నాయకుల మెమొరాండం

పెదపాడు, అక్టోబరు 15

నెలు యిటీవలా ఎడిసి తాలూకాలో తీవ్ర వాడ్ల పరిస్థితులు నెలకొంటే మైక్ ఎండి పోతున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా రైతులు నుండి రుణాలను వసూలు చేస్తున్నారు. తక్షణం ఈ తతంగాన్ని ఆపాలని జిల్లా రైతునంఘ కార్యదర్శి శ్రీ యస్. కాశన్న ప్రభుత్వపక్షం కలుసుకొని ఆర్. డి. ఓ. కు మెమొరాండం సమర్పించారు.

అక్టోబరు 8 వ తేదీన కలుసుకొని రెవిన్యూ డివిజనల్ అధికారి పొదిలి వచ్చారు. ఆ సందర్భంలో కాశిరెడ్డి, పొదిలి ఎఱ్ఱజండా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొసం వంకరావుతో కూడిన ఈ క్రింది మెమొరాండమును సమర్పించి అందరి అంశాలను వివరించారు. వారివుపోతో పాటు కొంత మంది ప్రజలు కూడా వున్నారు.

ఆ మెమొరాండంలోని అంశాలివి:

పొదిలి తాలూకాలో 1965.66 సంవత్సరంలోనేకాక ఈ సంవత్సరం వైతం తీవ్ర కరువు ఏర్పడినదని సంభవించి మొత్తం పర్కలో వాటు కొదవ గొప్పో ఉలా వారు ముందే చెప్పుచుల క్రింద సాగుమీ భూములలోని పంటలు వైతం దెబ్బతిన్నాయి. ఈ విషయాలను గత నెల 15 వ తేదీ 40 గ్రామాల ప్రజలు, మేము తహసీల్దారుకు వివరించినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి తన్నిలు తీసుకొనకపోగా రైతులు చెల్లించవలసిన రుణాలను వసూలు చేస్తూనే వున్నది. ఇది చాలా అన్యాయమైన విషయం. ఇప్పటికైనా ప్రభుత్వం ఏర్పడితిని గుర్తించి తక్షణం ఈ క్రింద పేర్కొన్న కరువు నివారణ చర్యలను పూనుకోవాలి.

(1) పొదిలి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి (2) అప్పిరకాల రుణాలు వసూళ్ళను ఆపుచేయాలి (3) కరువు పనులు చూపాలి. (4) గ్రామాలలో చౌకడిపోలు ఏరిపాటుపె

రేడియో

బుధవారం అక్టోబరు 18
శక 1889 ● ఆశ్వయుజ 26

విజయవాడ

357.1 మీ (340 కిలోసై)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి. 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె.వా: 7.15 సి. ఎస్. లక్ష్మీనారాయణన్ - గాత్రం: 7.45 సుగంధంగీత్: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 జైనిన్ హసన్ - సితార్. 9.00 వాతావరణసూచన - ప్రసారసమాప్తి:

మధ్యాహ్నం 11.45 ఉన్నత పాఠశాలకు. సింధుప్రాంత నాగరికత నాంఘికశాస్త్ర పాఠము 10 వ తరగతికి 12.05 సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 హైదరాబాదు: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన: ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 హైదరాబాదు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం: 6.25 ప్రకటించబడును: 6.30 వంటకీయబడు. 7.00 తె. వా. 7.15 వెలుగుబాట: 7.30 భారత దర్శనం. 7.45 లలిత సంగీతం: 8.00 హైదరాబాదు: 8.30 చిత్ర తరంగిణి: 9.00 అం. వా: 9.15 అల్లినుండి విజే. 9.30 ఆంగ్లం: 9.45 అమృతవర్షిణి 10.30 అం. వా: 10.35 జన గణ మన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. మంగళధ్వని - కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె.వా: 7.15 సి. ఎస్. లక్ష్మీనారాయణన్ - గాత్రం: 7.45 సుగంధంగీత్: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 జైనిన్ హసన్ - సితార్. 9.00 వాతావరణసూచన - ప్రసారసమాప్తి:

మధ్యాహ్నం 11.45 ఉన్నత పాఠశాలకు. సింధుప్రాంత నాగరికత నాంఘికశాస్త్ర పాఠము 10 వ తరగతికి 12.05 సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా. 2.00 వాతావరణసూచన - చిత్రసీమ: -30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం: 5.50 వద్యపఠనం: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా. 6.15 ప్రాం. వా - ఉర్దూ: హైదరాబాద్. కడపలు మ్మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 భారత దర్శనం. 7.35 చిత్రసీమ: 7.45 కాలక్షేపం - జరుగుతున్న సంఘటనలు - ప్రసంగం: 7.55 విరామ సంగీతం: 8.00 రూపరాగం - నాటిక. 8.30 సి. ఎస్. లక్ష్మీనారాయణన్ - గాత్రం: 9.00 అం. వా: 9.15 విలేకుండి రిలే: 9.30 జాతీయ కార్యక్రమాలు: 9.45 యస్. యస్. శ్రీనివాసన్ - వేణువు: 10.30 అం. వా. 10.35 హిం. వా: 10.40 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సాయం 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సాయం 5.30 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సాయం 5.30 నుండి రాత్రి 10 40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1000 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 చిత్రపటాలు: 2.10 ఉ. వా: 2.20 సుగంధంగీత్. 2.30 శాస్త్రీయ సంగీత్; 2.50 సుగం సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కన్నడ కార్యక్రమం 8.15 మరాఠీ శ్రోతలకు: 8.30 జమాల్ ఖాన్ - సితార్: 9.00మరాఠీ: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.27 వందేమాతరం. మంగళ గానం: 6.30 నేటి కార్యక్రమ వివరణ: 6.40 అం. వా: 6.45 సంగీతాన్నుతం. 7.00 తె. వా: 7.15 సంగీత సుధ. 7.30 పామాజ: 8.00 అం. వా: 8.15 ప్రసార ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ వెబుదిగళ్: 1.00 ఆంగ్లములు: 1.30 అం. వా 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోసై)
[సాయం 5.30 నుండి 6 05 వరకు)
60.96 మీటర్లపై గూడా)

సాయంత్రము 5.30 ఆంగ్లం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ వెబుదిగళ్ 6.20 కెంది రెళ్ళు అదు (నాటిక). 7.00 తె. వా 7.15 సంగీత మంజరి: 7.30 చిత్ర గానం: 8.05 కోయంబత్తూరు ఆల్ ఇండియా ప్రం: 8.20 అంజలి: 8.40 వార్తాసంగీతం: 9.00 అం. వా. 9.15 విలే సుంతి రిలే. 9.30 ఆంగ్లం: 9.50 విరామ సంగీతం. 10.00 ఎమ్. రాధాకృష్ణన్: వయలిన్. 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

'కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాకంటక చర్యలను ప్రతిఘటించండి'

కమ్యూనిస్టు శాఖా మహాసభల పిలుపు

విజయవాడ, అక్టోబరు 16

కాంగ్రెస్ పాలకుల ప్రజాకంటక పాలనలో విసిగి వేసారిన ఆంధ్ర ప్రజాబాహుళ్యం సుసంఘటితమై ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను ప్రతిఘటించవలసిందిగా కమ్యూనిస్టుశాఖా మహాసభలు పిలుపిస్తున్నాయి కూలిదండును, విశాలాంధ్ర మాసోత్సవాన్ని జయప్రదం మొనర్చేందుకు దీక్షాధారణ వహిస్తున్నాయి

అనంతపురం జిల్లా కల్యాణదుర్గం తాలూకా బెస్తరపల్లె గ్రామ శాఖ మహాసభ ఈ నెల 10 వ తేదీన అత్యంత ఉత్సాహపూరితవాతావరణంలో జరిగింది. గ్రామంలో తోంబాలతోనూ, వార్డుపోస్టర్లతోనూ అలంకరించారు.

మధ్యాహ్నం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. ఎస్ శర్మ ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం శ్రీ కె. లోత్తి అధ్యక్షతన సభా సభ ప్రారంభమైంది. శ్రీ ఆర్ హనుమంతప్ప, 194. నుండి నేటివరకు బెస్తరపల్లె కమ్యూనిస్టుశాఖ నడిపిన ప్రజా రాజకీయ ఆర్థిక పోరాటాలను గురించి వివరిక సమర్పించారు.

ప్రతినిధుల చర్చల అనంతరం వివేదిక ఆమోదించబడింది

రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ పి. వెంగయ్యనాయుడు వ్యవసాయ కార్మికోద్యమం గురించి వివరించిన విస్తృత బెస్తరపల్లెశాఖ నడిపిన వ్యవసాయ కార్మిక పోటీలు విని ఉత్తేజితులైనారు

5 విశాలాంధ్ర పత్రికలను ఏజన్సీ ఏర్పాటు చేయాలని. 14 గ్రామాలలో కూలిదండు ప్రచారం చేయాలని. మహాసభపై 2 వేల సంతకాలు సేకరించాలని. 500 వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వం చేర్పించాలని మహాసభ నిర్ణయం గైకొన్నది.

కల్యాణదుర్గం తాలూకాలో ఏర్పడిన ఐదు పరిస్థితులపై తీర్మానిస్తూ తాలూకాలో వెంటనే కరువు ఎనుదు ప్రారంభించాలని చౌకధాన్యం డిపోలుపెట్టి ప్రజలందరికీ ధాన్యం సరఫరా చేయాలని. పిడుగుపాటు కర్షకుల సరఫరా చేయాలని డిమాండ్ చేసింది.

తదనంతరం రాత్రి జరిగిన బహిరంగ సభకు శ్రీ యస్. లింగన్న అధ్యక్షత వహించారు. కందుకూరు సమితి అధ్యక్షులు శ్రీ జి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ, ప్రజాందోళన లేకుండా ప్రస్తుత ప్రభుత్వం ఏకపక్షంగా, శ్రీ స్వామినాథన్, శ్రీ కందనంకేశవరావు శ్రీ పుడిదర్ల శ్రీనివాసులు శ్రీ చింతాలాబత్తుల గుంటూరు ఏనుదాసు శ్రీ ముత్యాల ప్రసాద్ సందర్భ సభ్యులుగా ఎన్నికైనారు. తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ పూసపాటి వెంకట సర్వయ్య కార్యవర్గ సభ్యులు శ్రీ ఇ. దేవదానం. శ్రీ దేవ మునెయ్య. శ్రీ కనుమూరు రంగరాజు సమావేశానికి కమిటీ తరపున హాజరయ్యారు.

కిష్టాపురం

వరంగల్ జిల్లా వరంగల్ తాలూకా కిష్టాపురం గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ శ్రీ కొండెం వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగింది. తాలూకా కమిటీ సభ్యులు శ్రీ మునగాల జనార్దనరెడ్డి విశాలాంధ్ర పత్రికకు చందాలు చేర్పించాల్సిన అవసరతను వివరించారు.

సభ అధ్యక్షులు విశాలాంధ్ర పత్రిక తెప్పించుటకు రు 12 లు చందా యిచ్చారు తాలూకా మహాసభకు ఇద్దరు ప్రతినిధులను ఎన్నుకున్నారు. శాఖా కార్యదర్శిగా శ్రీ అలి ముంట్ల సాయిలు ఎన్నికయ్యారు.

నేనాల

డేవెందులో కాపనసభకు వెళ్ళనున్న కూలి దండుకు 15 నుండిని సంసంబంధానికి వరంగల్ జిల్లా మహబూబాబాద్ తాలూకా నేనాల గ్రామ శాఖ మహాసభ నిర్ణయించింది. ఈ మహా శాఖ ఈనెల 9వ తేదీన జరిగింది

శాఖ కార్యదర్శిగా శ్రీ వి. కృష్ణారెడ్డి. కమిటీ సభ్యులుగా శ్రీయుతులు పి ఎల్లారెడ్డి. పి. నర్సయ్య. వి. రామయ్య. తోట యెల్లయ్య; కె మల్లుకాదారి ఎన్నికయ్యారు

తాలూకా మహాసభకు 14 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

గ్రామశాఖ మహాసభకు శాఖ సభ్యులు శ్రీ తీగల సత్యనారాయణ. తాలూకా కార్మిక సంఘం ఎఫ్ కార్యదర్శి శ్రీ ఆకుల సత్తెయ్య హాజరయ్యారు

బయ్యపల్లి, ఏరువారిపల్లె

ఈ నెల 5 వ తేదీన నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకా బయ్యపల్లి గ్రామ పార్టీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి శ్రీయుతులు కె గురుస్వామిరెడ్డి. యస్ హనీఫ్. కె శ్రీయుతులు హాజరయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు సంవత్సర చందా కట్టారు.

కనిగిరి తాలూకా ఏరువారిపల్లె గ్రామ పార్టీ శాఖ మహాసభ రేపటి రాత్రి జరిగింది. ఈ సమావేశంలో కూలిదండు ప్రాముఖ్యతను గురించి శ్రీ యస్ హనీఫ్ వివరించారు. శ్రీ కె. గురుస్వామిరెడ్డి రాజకీయ నివేదిక యిచ్చారు.

శాఖ కార్యదర్శిగా శ్రీ గుడాల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా యస్ మస్తాన్ ఎన్నికయ్యారు

ఈ శాఖ తరపున విశాలాంధ్ర పత్రికకు సంవత్సర చందా చెల్లించారు.

మారెళ్ళ

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా మారెళ్ళ గ్రామ పార్టీ మహాసభ ఈ నెల 10 వ తేదీన శ్రీ పి. పిచ్చయ్య అధ్యక్షతన జరిగింది. సభకు 40 మంది సభ్యులు హాజరయ్యారు. శాఖ కార్యదర్శిగా శ్రీ తలనేని వెంకట సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

విశాలాంధ్ర పత్రికకు సంవత్సర చందా కట్టాలని మహాసభ తీర్మానించింది.

ఉడికి తుమూరు

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా ఉడికి తుమూరు గ్రామపార్టీ శాఖ మహాసభ శ్రీ పరి గొండ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన ఈ నెల 10 వ తేదీన జరిగింది.

మహాసభకు జిల్లాసమితి సభ్యులు శ్రీ సాలా ఉదయ్ హాజరయ్యారు.

శాఖా కార్యదర్శిగా డా. టి సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తాలూకా పార్టీ మహాసభకు ఉడికి తుమూరు గ్రామంలో జరపడానికి అభ్యర్థించాలని, కూలిదండు కార్యక్రమంలో పాల్గొనుటకు ఒకరిని పంపాలని, మహాసభకు వేయి సంతకాలు సేకరించాలని తీర్మానించారు.

విశాలాంధ్ర పత్రికకు 2 చందాలివ్వాలని నిర్ణయించారు.

చింతపల్లి

విశాఖ జిల్లా చింతపల్లి గ్రామ శాఖ సమావేశం ఈ నెల 10 వ తేదీన శ్రీ మూలపల్లి నిర్మల్ అధ్యక్షతన జరిగింది

శాఖ కార్యదర్శిగా శ్రీ పోలరాజు తాత అప్పారావు ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు తప్పించాలని, యువజన సంఘాన్ని నిర్మాణం చేయాలని తీర్మానించారు.

లింగపేరం

విశాఖపట్నంజిల్లా చింతపల్లి తాలూకా లింగపేరం గ్రామ శాఖ మహాసభ ఈ నెల 9 వ తేదీన శ్రీ కొర్ర కన్నా అధ్యక్షతన జరిగింది

శాఖా కార్యదర్శిగా శ్రీ పాగిన లక్ష్మణ రావును ఎన్నుకున్నారు.

ఈ సమావేశానికి శ్రీ దేవవరపు మార్కండేయులు హాజరయ్యారు.

విశాలాంధ్ర పత్రిక తెప్పించాలని ఈ సమావేశం నిర్ణయించింది

చింతపల్లి యూనిట్ సమావేశం

విశాఖపట్నం జిల్లా చింతపల్లి యూనిట్ సమావేశం ఈ నెల 4 వ తేదీలో శ్రీ తగ్గి వీరయ్యదొర అధ్యక్షతన జరిగింది. తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మేకా సూరిబాబు ఈ సమావేశానికి హాజరై రాజకీయ నివేదిక యిచ్చారు.

చింతపల్లి యూనిట్‌లోని పార్టీ శాఖల కార్యదర్శుల ఎన్నికలు త్వరితంగా జరిపించాలని, కైతవసంఘాలను ఏర్పరించాలని పార్టీ సాహిత్యాన్ని తెప్పించి సభ్యులకు అందజేయాలని తీర్మానించారు.

10 పత్రికలతో విశాలాంధ్ర ఏజన్సీని, నెల కొల్పాలని సమావేశం నిర్ణయించింది.

చింతపల్లిప్రాంత రైతు సంఘాన్ని తాలూకా రైతుసంఘంగా రూపొందించాలని సమావేశం నిర్ణయించింది.

లక్కవరపుపేట

విశాఖపట్నంజిల్లా చింతపల్లి తాలూకా లక్కవరపుపేట గ్రామశాఖ మహాసభ ఈనెల 7వ తేదీన శ్రీ వంతల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ దేవగిరి మల్లింగంను ఎన్నుకున్నారు.

విశాలాంధ్ర పత్రిక తెప్పించాలని. రైతు సంఘం సభ్యత్వం 100 పైగా చేర్పించాలని సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశానికి శ్రీ మామిడి తుందరరావు హాజరయ్యారు.

చిలువూరు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా చిలువూరు గ్రామ శాఖ మహాసభ ఈ నెల 10 వ తేదీన పురంగా జరిగింది.

సభ ప్రారంభానికి ముందు 20 మంది పార్టీ సభ్యులు, 3 గురు అభ్యర్థులు జెండా వందనం చేశారు.

మహాసభకు అధ్యక్ష వర్గంగా శ్రీయుతులు షేక్ అబ్బాస్ సత్తార్. పూనాటి జేవిడ్‌ను ఎన్నుకున్నారు.

సభ ప్రారంభంలో మృతి చెందిన అమరులకు జోహార్లర్పిస్తూ 2 నిముషాలపాటు మౌనం పాటించారు.

మహాసభకు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ రోకం వెంకటేశ్వరరావు హాజరై రాజకీయ నివేదిక యిచ్చారు.

కూలిదండుకు 7గురిని సంపంధించాలని. 300 వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం చేర్పించాలని, మహాసభపై వంతకాలు సేకరించాలని. 6 విశాలాంధ్ర పత్రికలు తెప్పించాలని నిర్ణయాలు తీసుకున్నారు.

శాఖా కమిటీ కార్యదర్శిగా శ్రీ ఘంటం భాస్కరరావు. కమిటీ సభ్యులుగా శ్రీయుతులు చిలువూరు ఏసోబు నెలికంటి రామయ్య. కాట్రగడ్డ సుబ్బారావు. ముసునూరు ధాన్యదరావును ఎన్నుకున్నారు

తుమ్మపూడి

ఒంటూరుజిల్లా తెనాలి తాలూకా తుమ్మపూడి గ్రామ పార్టీ శాఖ మహాసభ ఈ నెల 8 వ తేదీన శ్రీ బుర్రా ప్రకాశం అధ్యక్షతన జరిగింది

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ ఘంటంపాటి మహాసభకు హాజరై రాజకీయ నివేదిక యిచ్చారు.

శాఖాకార్యదర్శిగా శ్రీ వెంకటనరసింహం ఎన్నుకున్నారు ఒక విశాలాంధ్ర చందా తెప్పించాలని వ్యవసాయ కార్మికసంఘం సభ్యత్వం 50 చేర్పించాలని. కూలిదండు సభ్యత్వం 200 ఎంతకాలు సేకరించాలని. కూలి దండుకు ఇద్దరు ప్రతినిధులను పంపాలని మహాసభ నిర్ణయించింది

చినపాలెం

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా చినపాలెం గ్రామ పార్టీ మహాసభ ఈ నెల 7 వ తేదీన శ్రీ పెన్మత్సా సాంబశివరావు అధ్యక్షతన జరిగింది

శాఖా కార్యదర్శిగా శ్రీ బాసిరెడ్డి హనుమంతరావును ఎన్నుకున్నారు.

3 విశాలాంధ్ర పత్రిక చందాలు కట్టించాలని, కూలిదండుకు ఒకరిని పంపించాలని మహాసభకు 200 వంతకాలు సేకరించాలని. వ్యవసాయ కార్మికసంఘం సభ్యత్వం 75 చందా చేర్పించాలని మహాసభ నిర్ణయించింది

పిడికిపాలెం

తెనాలి తాలూకా పిడికిపాలెం గ్రామశాఖ మహాసభ శ్రీ అళ్ళ రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ లోకం వెంకటేశ్వరరావు హాజరై రాజకీయ నివేదిక యిచ్చారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ అళ్ళ రామిరెడ్డి ఎన్నుకున్నారు.

కూలిదండుకు ఇద్దరిని పంపాలని మహాసభకు 100 వంతకాలు సేకరించాలని 100 చందాలు వ్యవసాయ కార్మిక సంఘంలో చేర్పించాలని మహాసభ నిర్ణయించింది. విశాలాంధ్ర పత్రికకు 2 చందాలివ్వాలని తీర్మానించారు

చింతపల్లి

విశాఖ జిల్లా చింతపల్లి గ్రామ శాఖ సమావేశం ఈ నెల 10 వ తేదీన శ్రీ మూలపల్లి నిర్మల్ అధ్యక్షతన జరిగింది

శాఖా కార్యదర్శిగా శ్రీ పోలరాజు తాత అప్పారావు ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు తప్పించాలని, యువజన సంఘాన్ని నిర్మాణం చేయాలని తీర్మానించారు.

కనిగిరిలో పంచదారకు కటకట

కనిగిరి. అక్టోబరు 15

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకాలో పంచదార లభ్యంకాక ప్రజలు నానాఇబ్బంది పడుతున్నారని. దసరాపండుగరోజుకైతం కిలో పంచదారకూడా దొరక్క అవస్థపడ్డారని జిల్లాకమ్యూనిస్టు సమితిసభ్యుడు శ్రీ పయ్యావుల హనీఫ్ తెలియచేస్తున్నారు. ఆయనఇంకా ఇలా తెలియచేస్తున్నారు.

కనిగిరి తాలూకాలో పంచదార కోటాలు ఎవరికి ఇస్తున్నారో అక్కడి ప్రజలకే తెలియదు. కనిగిరికి కనీసం 15 మైళ్ళ నుండి ప్రజలు కాళ్ళు తడ్డుకొంటూ తాలూకా ఆఫీసుకువచ్చి గంటల కొంది క్యూలోనిలబడి కొందరు కిలో పర్మిట్లుతీసుకొనుట. మరికొందరు సాయంత్రం 4 గంటల వరకువుండి అన్నం. నీళ్ళు లేక రిక్తహస్తాలతో తిరిగిపోతున్నారు.

ఈ విషయం తెలిసి 9వ తేదీన వదిగంటలకు తాలూకా ఆఫీసుకు వెళ్ళగా 400 మంది ప్రజలు క్యూలో నిలబడి వున్నారు. చక్కెర లేనన్నారు. వందలో వందలు అనిఅనుకొంటూ ఎండుగుక్క కూడా పావుకిలో పంచదార దొరకని దుస్థితి మన తాలూకాకు పట్టింది. అని చింతిస్తూ వెళ్ళిపోయారు.

అలా ఎందుకు చెప్పారని అడగ్గా స్టాకు అయిపోయినది. మేము ఏమిచేస్తాం అని తాలూకా ఆఫీసులో చెప్పారు తెల్ల కార్డుదారులకు కూడా కొందరికి యిచ్చి కొందరికి ఇవ్వుటలేదు.

పెడనలో దసరాపండగనాడు పంచదారకు కొరత

అధికారుల చర్య ఫలితంగా

(విశాలాంధ్ర విలేకరి)

పెడన. అక్టోబరు 16

కృష్ణాజిల్లా పెడనగ్రామంలో దసరాపండగనాడు ప్రజలు పంచదారకు నోచుకోలేదు అనడం కొందరు కొన్నిమాసాలతరబడి నుండి పంచదార, కిరోసిన్ లభ్యంకాక ఇబ్బందులు పడుతున్నారు.

ఈ గ్రామంలో తాలా కాలంగా గుర్తింపు కార్డుల పద్ధతిద్వారా పంచదార పంపిణీలు జరుగుతున్నవి. ఈ సంవత్సరాలక్రితం పంచదారకు శ్రీవమిన కొరత ఏర్పడినప్పుడు తాలూకా తహసీల్దారు ఈ కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టారు. నాటినుండి ఈ పద్ధతి ద్వారానే పంపిణీ జరుగుచున్నది.

ఇప్పుడు పంచదారకోటాను నిర్ణయించే అధికారికి ఆకాపను గౌరవించాలనే బాధ్యత లేకపోవడంతో డీలర్లుకు అరబస్తా ఇస్తాం. ఇస్తాఇస్తాం అంటూ ఆవలు ఇవ్వకుండానే కాలయాపన చేస్తున్నారు. గ్రామంలోని 7గురు డీలర్లువద్ద సుమారు 400 వందల వంతున కార్డులున్నాయి. ఇస్తా. అరబస్తాతెచ్చి ఎవరికి జవాబుబుచ్చలేక అనుట తేనకనే మాను కుంటున్నారు. డీలర్లుకు కూడా పడులు కుంటున్నారు.

పండుగకు సైతం పంచదార లేకపోవడంతో ప్రజలు చాలా ఆవస్థపడ్డారు అన్నదికి ఒక మార్గమని కమ్యూనిస్టుపార్టీ తెలియజేసింది. ప్రజాస్వామిక సద్దుమణు అనుదారో ఉన్న దేశాలలో ఇది సాధ్యమని కూడా కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

సోవియట్ యూనియన్‌లో సోషలిజం నిర్మించడం సాధ్యం కానీ, శాంతియుత సహజీవనం మిథ్య అని ట్రాట్స్కీవాదించారు. సామ్రాజ్య వాదంమీద నేడుగా సైనికంగా తలపడాలని అయన వాదించారు.

ట్రాట్స్కీకి సోవియట్ కార్మికవర్గ శక్తిమీద విశ్వాసం లోపించింది.

ఆధునిక పురోగతి వృద్ధిలో అమెరికాను సోవియట్ కార్మికులు అధిగమించగలరనే విశ్వాసం అయనకు లేదు. ఎవరిది ప్రమంద దేశాల విప్లవ శక్తులను కూడా తప్పుడు అంచనా చేశారు

మావో జెడాంగ్‌వాదుల నాయకత్వంలో ఎదుగుతున్న మార్క్సిస్టులు. ట్రాట్స్కీనే అనుసరిస్తున్నారు. ప్రజలకు సుఖవదమైన జీవితాన్ని సమకూర్చుటంలో అమెరికాతో సోవియట్ పోటీ పడకూడదనీ, సోవియట్ సైనిక తోడ్పాటు వలన తప్పనిసరి సమంతంగా విప్లవోద్యమం విజయం పొందలేదనీ వాదిస్తున్నారు.

వారికతడ సత్యాలను వారు విస్మరిస్తున్నారు. క్యూబా విప్లవం ఎలా విజయం పొంది మొదలో వారు గుర్తించడు. అల్జీరియా ఎలా స్వాతంత్ర్యం పొందిందో వారు చెప్పరు. సైనిక తోడ్పాటు ద్వారా కాకుండా, ఆర్థిక సాంకేతిక సహాయంవల్ల, సామ్రాజ్యవాదం సైనిక శక్తి దీటుగా నిలవడం వల్ల సోవియట్ యూనియన్ శాంతియుత సహజీవనాన్ని ఎలా అనుసరిస్తున్నదో వారు గుర్తించరు.

వియత్నాం విషయంలోనూ అంతే. వియత్నాంపై సోవియట్ విధిస్తున్న నిబంధనలకు సోవియట్ యూనియన్ సకలసహాయమూ చేస్తున్నది. వియత్నాంవారు ఎన్నుకునేరీతి అస్త్రాలు వలంటీర్లను పంపడానికి సోవియట్ సిద్ధంగా ఉన్నది ఇంతకా శాంతియుత సహజీవనంలో మార్పు వస్తున్న. లెనిన్ కాలంనాటికన్న సామ్రాజ్యవాదుల శక్తి బలహీన పడలేదా అన్నదే ప్రస్తుతాంశం.

శాంతియుత పరివర్తన పెట్టు పడివాదుల ఇష్టా ఇష్టాలమీద ఆధారపడి లేక అంతరంగిక శక్తులన్ని సృష్టించాలనే పెట్టుబడిదారుల ఎత్తులను కార్మిక వర్గం. తన పోరాటాలు ఉద్ధృతి యమహారశక్తితో ఎదుర్కొగలదా లేదా అన్న సమస్యపై శాంతియుత పరివర్తన ఆధారపడివుంది.

ఒక దేశంలో విప్లవ శక్తుల. విప్లవ ప్రతిఘాతకుల బలాబలాలపై శాంతియుత పరివర్తన ఆధారపడివుంది. విప్లవ ప్రతిఘాతశక్తులను మాత్రమే పైచేయి వుండుందనీ, అంతరంగిక శక్తులు అనివార్యమనీ చెప్పేది పిడివాదం మాత్రమే.

లెనిన్ రోజులలో కన్నా ఇప్పుడు రాజ్యాంగ యంత్రం మరింత బలపడిందని మార్క్సిస్టులు అంటున్నారు. అటువంటి స్థితిలో ఈ సమయంలో సద్దులాడ ఎందుకు విప్లవపు విప్లవ కారులు తమ అభిప్రాయాలను దాచుకోవడానికి సందేహిస్తారు. అప్పుడు సోషలిస్టేతర దేశాలలోనూ అంతరంగిక శక్తులను రేకెత్తించ పలసిందేనని వారు ప్రకటించవచ్చునుగదా!

ఇటువంటి తర్కంతో ఆలోచిస్తే కమ్యూనిస్టులు తమ రోజులన్న 'సత్యవతి' గ్రామాలు దోహదం అమెరికా ఏజంట్లనీ, నకిలీ లెనిన్వాదులనీ పిలవటంలో అర్థంలేదు. మార్క్సిస్టుల సిద్ధాంతాలను సత్యశీలత గ్రామాంతరీ భక్తిని అవగాహన చేస్తున్నాడు.

ఐక్యతతో ఉన్నప్పుడు కమ్యూనిస్టుపార్టీ ఆమోదించిన అన్ని సిద్ధాంతాలు మార్క్సిస్టులు ఎత్తివేశారు. వారు ప్రస్తుతం ఉన్నిస్తూ అవకతవకలు పరిశీలిస్తున్నారు.

మార్క్సిస్టులదాడి

[3 వ పేజీ తరువాయి]

వాతావరణాలు జరిగినసంగతి మనంమర్చిపోరూడదు.

ట్రాట్స్కీ అనుగుజాడలలో మార్క్సిస్టులు

సోవియట్ యూనియన్‌లో సోషలిజం నిర్మించడం సాధ్యం కానీ, శాంతియుత సహజీవనం మిథ్య అని ట్రాట్స్కీవాదించారు. సామ్రాజ్య వాదంమీద నేడుగా సైనికంగా తలపడాలని అయన వాదించారు.

ట్రాట్స్కీకి సోవియట్ కార్మికవర్గ శక్తిమీద విశ్వాసం లోపించింది.

అధిక పురోగతి వృద్ధిలో అమెరికాను సోవియట్ కార్మికులు అధిగమించగలరనే విశ్వాసం అయనకు లేదు. ఎవరిది ప్రమంద దేశాల విప్లవ శక్తులను కూడా తప్పుడు అంచనా చేశారు

మావో జెడాంగ్‌వాదుల నాయకత్వంలో ఎదుగుతున్న మార్క్సిస్టులు. ట్రాట్స్కీనే అనుసరిస్తున్నారు. ప్రజలకు సుఖవదమైన జీవితాన్ని సమకూర్చుటంలో అమెరికాతో సోవియట్ పోటీ పడకూడదనీ, సోవియట్ సైనిక తోడ్పాటు వలన తప్పనిసరి సమంతంగా విప్లవోద్యమం విజయం పొందలేదనీ వారు భావిస్తున్నారు.

వాస్తవిక పరిస్థితులను వారు విస్మరిస్తున్నారు. క్యూబా విప్లవం ఎలా విజయం పొంది మొదలో వారు గుర్తించడు. అల్జీరియా ఎలా స్వాతంత్ర్యం పొందిందో వారు చెప్పరు. సైనిక తోడ్పాటు ద్వారా కాకుండా, ఆర్థిక సాంకేతిక సహాయంవల్ల, సామ్రాజ్యవాదం సైనిక శక్తి దీటుగా నిలవడం వల్ల సోవియట్ యూనియన్ శాంతియుత సహజీవనాన్ని ఎలా అనుసరిస్తున్నదో వారు గుర్తించరు.

వియత్నాం విషయంలోనూ అంతే. వియత్నాంపట్ల సోవియట్ విధిస్తున్న నిబంధనలకు సోవియట్ యూనియన్ సకలసహాయమూ చేస్తున్నది. వియత్నాంవారు ఎన్నుకునేరీతి అస్త్రాలు వలంటీర్లను పంపడానికి సోవియట్ సిద్ధంగా ఉన్నది ఇంతకా శాంతియుత సహజీవనంలో మార్పు వస్తున్న. లెనిన్ కాలంనాటికన్న సామ్రాజ్యవాదుల శక్తి బలహీన పడలేదా అన్నదే ప్రస్తుతాంశం.

శాంతియుత పరివర్తన పెట్టు పడివాదుల ఇష్టా ఇష్టాలమీద ఆధారపడి లేక అంతరంగిక శక్తులన్ని సృష్టించాలనే పెట్టుబడిదారుల ఎత్తులను కార్మిక వర్గం. తన పోరాటాలు ఉద్ధృతి యమహారశక్తితో ఎదుర్కొగలదా లేదా అన్న సమస్యపై శాంతియుత పరివర్తన ఆధారపడివుంది.

ఒక దేశంలో విప్లవ శక్తుల. విప్లవ ప్రతిఘాతకుల బలాబలాలపై శాంతియుత పరివర్తన ఆధారపడివుంది. విప్లవ ప్రతిఘాతశక్తులను మాత్రమే పైచేయి వుండుందనీ, అంతరంగిక శక్తులు అనివార్యమనీ చెప్పేది పిడివాదం మాత్రమే.

లెనిన్ రోజులలో కన్నా ఇప్పుడు రాజ్యాంగ యంత్రం మరింత బలపడిందని మార్క్సిస్టులు అంటున్నారు. అటువంటి స్థితిలో ఈ సమయంలో సద్దులాడ ఎందుకు విప్లవపు విప్లవ కారులు తమ అభిప్రాయాలను దాచుకోవడానికి సందేహిస్తారు. అప్పుడు సోషలిస్టేతర దేశాలలోనూ అంతరంగిక శక్తులను రేకెత్తించ పలసిందేనని వారు ప్రకటించవచ్చునుగదా!

ఇటువంటి తర్కంతో ఆలోచిస్తే కమ్యూనిస్టులు తమ రోజులన్న 'సత్యవతి' గ్రామాలు దోహదం అమెరికా ఏజంట్లనీ, నకిలీ లెనిన్వాదులనీ పిలవటంలో అర్థంలేదు. మార్క్సిస్టుల సిద్ధాంతాలను సత్యశీలత గ్రామాంతరీ భక్తిని అవగాహన చేస్తున్నాడు.

ఐక్యతతో ఉన్నప్పుడు కమ్యూనిస్టుపార్టీ ఆమోదించిన అన్ని సిద్

పదకొండు రోజులుగా సాగుతున్న ఆంధ్ర విద్యార్థుల సమ్మె

విద్యార్థుల న్యాయమైన కోర్కెల పట్ల అధికారుల నిర్లక్ష్యం

పైగా పోలీసు జులుం : కార్యాచరణ సమితి నిరసన

విజయవాడ, అక్టోబరు 15

ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలో మాడిఫైడ్ రెగ్యులేషన్స్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన విద్యార్థి సమ్మె నేడు పదకొండవరోజున కూడా జయప్రదంగా కొనసాగుతున్నదని కార్యాచరణ సమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు విద్యార్థుల న్యాయమైన కోర్కెలపట్ల ప్రభుత్వ విశ్వవిద్యాలయ అధికారుల నిర్లక్ష్యాన్ని, విద్యార్థులపై పోలీసు జులుంను ఆయన తీవ్రంగా నిరసించారు

ఆ ప్రతినిధి తన ప్రకటనలో యింకా యిలా తెలిపారు.

మాడిఫైడ్ రెగ్యులేషన్లు పునఃసంహరించుకోవాలని, పరీక్ష వరితాల ప్రకటనలోని దౌన్యంపోవాలని, పరీక్షకాలం పెంచాలని, ఇంకా కొన్ని న్యాయసమ్మతమైన కోర్కెల సాధనకై గత 11 రోజులుగా యూనివర్సిటీ వ్యాప్తంగా సమ్మె జరుగుతున్నాయి ఇన్నాళ్ళనుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం - యూనివర్సిటీ కిమ్మనకపోవడంతో విద్యార్థుల్లో తీవ్ర ఆసంతృప్తి చెలరేగుతూ వుంది. దానికితోడు విద్యార్థులపై పోలీసుజులుం దినదినం పెరుగుతూవుంది. విద్యార్థుల సహనం కోల్పోకముందే సమస్యల పరిష్కారానికి పూనుకొమ్మని ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి, వైస్ ఛాన్సలర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. లేకపోతే తదుపరి జరిగే పరిణామాలకు కార్యాచరణ సమితి బాధ్యత వహించదని హెచ్చరిస్తున్నాము.

విశాఖపట్నం ఎ. వి. యన్. కళాశాల విద్యార్థుల అరెస్టులను కార్యాచరణ సమితి ఖండిస్తూంది. వెంటనే కేసులు ఉపసంహరించుకుని ప్రశాంతవాతావరణాన్ని కల్పించి సమస్యల పరిష్కారానికి పూనుకుని విజ్ఞప్తిని ప్రదర్శించాలని కార్యాచరణ సమితి విజ్ఞప్తి చేస్తూంది.

ఒంగోలు కళాశాలలో విద్యార్థుల సమ్మె

ఒంగోలు కళాశాల విద్యార్థులు కలపుల అనంతరం తిరిగి రెండు రోజుల నుండి సమ్మె సాగిస్తున్నారు.

చీరాల కళాశాలకు ఇంకా శెలవులున్నవి.

ఆంధ్ర విశ్వ విద్యాలయాధికారులకు శ్రీ భాట్టం హితవు:

సిండికేట్ అత్యవసర సమావేశానికై లేఖ

విజయవాడ, అక్టోబరు 15

డిగ్రీ కోర్సులో కొత్తగా ప్రవేశపెట్టిన మాడిఫైడ్ రెగ్యులేషన్సును ఉపసంహరించాలనే విద్యార్థుల కోర్కెలపై విశ్వవిద్యాలయ అధికారులు మొండి వైఖరిని ప్రదర్శించ రాదని ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యుడు, మాజీశాసనసభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేటిరాత్రి ఇక్కడ అన్నారు.

విశ్వవిద్యాలయ పేరుప్రతిష్ఠలకు భంగం కలగనీయరాదని, విద్యార్థుల పట్ల తనకు పూర్తి సానుభూతి ఉన్నదని ఆయన అన్నారు.

విద్యాసమస్యలపై విద్యార్థుల అభిప్రాయాలను పూర్తిగా అవగాహన చేసికొని వ్యవహరించాలని ఆయన అన్నారు.

మాడిఫైడ్ రెగ్యులేషన్సును ఉపసంహరించాలన్న విద్యార్థుల డిమాండ్‌పై ఏర్పడిన పరిస్థితిని సమీక్షించేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ తాను వైస్ ఛాన్సలర్‌కు లేఖ వ్రాసినట్లు ఆయన వెల్లడించారు. ఇలాంటి సమస్యలపై మొండివైఖరిని ప్రదర్శించే వానికన్న చర్చల ద్వారా విద్యార్థులను ఒప్పించేందుకు ప్రయత్నం చేయటం మంచిదని శ్రీ భాట్టం అన్నారు.

స్వతంత్ర తమిళనాడ్! శివసేనకు ప్రతికూలంగా ప్రీడమ్ పార్టీ నినాదం

కోయంబటూర్, అక్టోబర్ 15

"స్వతంత్ర తమిళనాడ్" అనే నినాదంతో తమిళనాడ్ ప్రీడం పార్టీ ఆధ్వర్యమున నేడు ఇక్కడ ఒక సదస్సు జరిగింది.

తమిళుల తమస్వాతంత్ర్యమును రక్షించుకోవాలని ఇతర ప్రాంతీయుల పెత్తనం సహించరాదని ఈ సదస్సు ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతూ తీర్మానించింది

తమిళనాడ్‌లో కేంద్ర ప్రభుత్వ రంగాలలో ఉంది పెత్తనం చేస్తున్న మలయాళీ ఉద్యోగులను తమ రాష్ట్రంలో లేకుండా చేయాలని వారి రాష్ట్రానికి వారిని బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సదస్సు విజ్ఞప్తి చేసింది. తమిళనాడ్‌లో అధికారం వహించుతున్న ఉత్తరాదివారిని బహిష్కరించాలంటూ మరో తీర్మానం చేసింది

ఒంగోలు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక

("విశాలాంధ్ర" విలేకరి)

ఒంగోలు, అక్టోబరు 14

ఒంగోలు పట్టణ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 8 న జరిగింది. మునిసిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తదుపరి 13మంది సభ్యులలో నలుగురు అయిన అధికార కాంగ్రెస్ మూలా ఎనిమిదవ రోడ్డు రాత్రికి ఎదుగుండపాడు చెరి (శాసనసభ్యులు శ్రీ చింతా రామచంద్రరెడ్డి గ్రామం) రాత్రికి అక్కడి ఇంకాపెట్టి వరిగ్గా సాయంత్ర 4.30 గంటలకు ఇంకోబస్తుతో మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. వీరితో పాటే కాంగ్రెస్ నాయకుడు రొండా నారాయణరెడ్డి, వారి అనుయాయులు కూడా వచ్చేశారు.

ప్రతిపక్షానికి చెందిన శ్రీ కృష్ణంగారపు శేషయ్యనాయుడు తదితరులు అప్పటికే మున్సిపల్ కార్యాలయానికి వచ్చియున్నారు.

కార్యక్రమాన్ని 4.40 గంటలకు ప్రారంభించుటతోనే నాయుడు తన ఆత్యంతరాన్ని తెలిపారు. కమిషనర్ ఆ ఆత్యంతరాన్ని త్రోసిపుచ్చారు. తదుపరి ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఛైర్మన్ ఎన్నికతంతు మొదలు పెట్టకోవడంతో నాయుడు తిరిగి ఆత్యంతరం తెలిపారు. దానిని నైతం కమిషనర్ తిరస్కరించారు. తక్షణం ప్రతిపక్షం మొత్తంగా వాకౌట్ చేసింది.

ఆనంతరం అధికార కాంగ్రెస్ మునాకు చెందిన కౌన్సిలర్లు శ్రీ తాతా కన్నయ్యను ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు.

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్‌తోనే అక్కడ చేరివున్నవారు ఎక్కడివారుఅక్కడ వేళ్ళిపోయారు. అధికారముతో ఎన్నిబట్టు కాస్తారై అనేవాడు లేకపోవడం గమనార్హం. పట్టణ ప్రజలేగాక చుట్టుపట్ల గ్రామాలప్రజలు కూడా నాయకు ఛైర్మన్ అయితే పట్టణం బాగుపడుతుందని ఆశించారు. అధికార మునా తన డబ్బు సంచులతోనూ, కుట్రలతోనూ జరగకుండా చేసిందని ప్రజలు అనుకుంటున్నారు.

మున్సిపల్ కౌన్సిల్‌లోని మొత్తంసభ్యుల సంఖ్య 24 ఒకే ఓటు మెజారిటీతో అధికార మునా గద్దెనెక్కింది.

జాన్సన్ యుద్ధోన్మాదానికి నిరసనగా అమెరికన్ మహిళ ఆత్మహననం

లాస్ ఎంజిల్స్ అక్టోబరు 16

వియత్నాంలో జాన్సన్ ప్రభుత్వ సైనిక జోక్యానికి అసమ్మతిగా 55 సంవత్సరాల అమెరికన్ మహిళ నిన్నయిక్కడ ఆత్మహననం గావించుకున్నది.

వంటినిండా పెట్రోలు పోసుకొని ఆమె నిప్పంటించుకున్నదనీ, కొద్దిసేపట్లో ఆమె దేహం అంతా అగ్నిగోళంగా మారిపోయిందని పోలీస్ అధికారులు అన్నారు.

ఆమె కాలిఫోర్నియా లోనే వుంది. దానిని తర్వాత పోలీసులు స్వాధీనపరచుకున్నారు. ఆ కారు పైకాంతి విజ్ఞప్తులు, వియత్నాంలో అమెరికా యుద్ధోన్మాదాన్ని నిరసించే కరపత్రాలు అంటించివున్నాయి.

నిర్యుద్ధ మండలంపై దాడులకు అసమ్మతి

వియత్నాం నిర్యుద్ధ మండలం పైఅమెరికా విమానదాడులు కొనసాగించడం పట్ల తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేస్తూ ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి నేడొక ప్రకటన గావించారు.

నిర్యుద్ధ మండలం వెంట అమెరికా సైన్యాల మోహరింపుపట్టి. యింకా వియత్నాంలోకల దూకుడుచర్యలంటే మూలనేదే అమెరికా పాలకుల అభిప్రాయంగా స్పష్టపడుతున్నదని చెప్పారు. ఈ నెలలో నిర్యుద్ధ మండలంపై అమెరికా విమానాలు 6 సార్లు దాడులు చేశాయని తెలిపారు

హిమాలయ పర్వత ప్రదేశాలలో కేంద్రాలు బదిలీ కేంద్రకేంద్రాలు నవంబరు 3, 18 తేదీల నుండి మూసివేస్తారు. శీతాకాలం గడిచిన తరువాత 6 నెలలకు ఈ కేంద్రాలను యాత్రికులను తిరిగి తెరుస్తారు.

చేగవేరాను పొట్టన పెట్టుకున్న బొలీవియా సైనిక ప్రభుత్వం

క్యూబా ప్రధాని కాస్ట్రో వెల్లడి

హవానా, అక్టోబరు 16

క్యూబా మాజీమంత్రి చేగవేరాను బొలీవియా సైనిక ప్రభుత్వం పొట్టనపెట్టుకొన్నదని క్యూబా ప్రధానమంత్రి ఫైడల్ కాస్ట్రో వివరించారు.

గతరాత్రి రాత్రివ్యాపారంగా ప్రసారం చెయ్యబడిన టెలివిజన్‌గోష్ఠిలో ప్రసంగిస్తూ అయిన యీ విషయంవెల్లడించారు. దక్షిణ అమెరికాలంతా ఈగోష్ఠిని ప్రసారంచేసారు. చేగవేరాన్యాయస్థానం మూడురోజుల సంతాప దినాలుగా ప్రకటించవలసిందిగా అపేక్షించారు.

కాస్ట్రోఉద్వేగ స్వరంతోనూ, విచారంతోనూ ప్రసంగించారు. ఆయన తదితరులో ఆయన అసాధారణ వ్యక్తి అనీ, విప్లవ వీరుడూ, సాహసోపేతుడు నిస్వార్థపరుడు అని తెలిపారు.

చేగవేరామరణ వార్త ధృవీకరించబడిందని అయన అన్నారు.

ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్‌తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన నల్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీకు తెలిసికొండుడు.

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఎత్తుకి

పంజాబు గవర్నరు పదవీ స్వీకారం

చండీఘర్, అక్టోబరు 16

ఈ ఉదయం యిక్కడ రాజభవనంలో జరిగిన ఒక ఉత్సవంలో డాక్టర్ ధర్మ సాహెబ్ చింతామణి నవాతే పంజాబు గవర్నరుగా పదవీస్వీకార ప్రమాణం చేశారు.

పశ్చిమజర్మనీలో ముర్రార్జీ ప్రకటనలు

తూర్పుజర్మనీ పత్రికల తీవ్రఅసమ్మతి

(బి. సి. ఎ. విలేకరి)

బెర్లిన్, అక్టోబరు 16

భారత డిప్యూటీ ప్రధాని ముర్రార్జీ దేశాయి ఇటీవల పశ్చిమ జర్మనీలో చేసిన కొన్నిప్రకటనలు తూర్పుజర్మనీ పత్రికల తీవ్ర విమర్శకు గురయినాయి.

ఛాన్సలర్ కిసింగర్‌తో జరిపిన చర్చల సందర్భంలో ఢిల్లీ ఒకేఒక జర్మనీ (పశ్చిమ జర్మనీ)గుర్తించుకుందని ముర్రార్జీఅన్నారు.

"యుద్ధానికి రెండు జర్మనీలు ఈనాడున్నాయనే" నెహ్రూ వైఖరికి భారత ఉపప్రధాని చేసిన ప్రకటన విరుద్ధమయిందని, తూర్పుజర్మనీ పత్రికలు వ్యాఖ్యానించాయి.

"భారత, పశ్చిమ జర్మనీలు రెండు అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి వ్యతిరేకమని" ముర్రార్జీ అన్న మాటలు బెర్లిన్ రాజకీయ పరిశీలకులకు గందరగోళాన్ని, ఆశ్చర్యాన్ని కల్గించాయి.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం విషయంలో భారత డిప్యూటీప్రధాని చేసిన ఈ ప్రకటనను దాన్ సైనిక తత్వవాదులు అణ్వాయుధాల కోసం తాము చేస్తున్న

(మిగతా 2వ పేజీలో)

సత్యనారాయణరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సమ్మెకు తయ్యారు గావలసిందిగా ఏ. పి. టి. యు. సి. తన అనుబంధ యూనియన్‌లకు పిలుపునిస్తున్నదని చెప్పారు.

ఇతర కార్మికసంస్థలు, ఐ యన్.టి యు సి, హెచ్ యమ్.యస్.యస్. హెచ్.యం.టి యితర కేంద్రరాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంస్థ సంయుక్తరాష్ట్ర వెలిందగలదన్న విశ్వాసాన్ని అయన వెల్లడించారు.

వైద్య ఉద్యోగుల మహాసభ కార్యక్రమ వివరాలు

హైదరాబాదు, అక్టోబరు 16

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ 5వ మహాసభలు రేపు సాయంత్రం 5.30 గంటలకు తిలక్ స్మారక భవనంలో జానపద మండలి సభ్యుడు శ్రీ మద్దుమెహియుద్దీన్ ప్రారంభిస్తారు. డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షత వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ప్రతినిధులు హరిజన్ నుండి తిలక్ స్మారకభవనం వద్దకు ఊరేగింపుగా వెళతారు. ఎ. పి. టి. యు సి. అధ్యక్షులు శ్రీ తోళ్ళపల్లి సత్యనారాయణ వక్తారావిష్కరణ జరుపుతారు.

శ్రీ క్యామందరరావు, ఎన్, సత్యనారాయణరెడ్డి, ఆర్. సి. రంగారావులు సభలో ప్రసంగిస్తారు. ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ అమరోత్తరామ్ పతికులను ఆహ్వానం పలుకుతారు.

రాష్ట్రంలో తీవ్ర నిరుద్యోగం, అధిక ధరలు

గణాంకసంస్థ ప్రకటన

హైదరాబాదు అక్టోబరు 14

ఈ సంవత్సరం ఆనవరసుండి మార్చితో అంతమైన మూడునెలలలోనూ ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ఉత్పత్తుల వర్తితి, కార్మిక వర్తితి చాలా అసంతృప్తికరంగా వుండనీ, నిరుద్యోగ సమస్య, ధరల పెరుగుదల చాలా తీవ్రంగా ఉన్నాయనీ, రాష్ట్ర ఆర్థిక గణాంకసంస్థ ప్రకటించింది.

అయితే ఎంటర్ ఎర్తితి పెరుగుటవల్ల రాష్ట్రఆర్థిక ఎర్తితి కొంత మెరుగు పరుచుకుని అ ప్రకటనలోవుంది. మెదక్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాదు, వరంగల్లు జిల్లాలలో వర్షాభావంవలన ఎంటర్ వరుండలేక పోయారనీ. ఆకాలవర్షాలవల్ల, వరంగల్ జిల్లాలోని కొన్ని తాలూకాలలో, కరీంనగర్ జిల్లాలోని ముఖ్యమైన తాలూకాలలోనూ, పశువులు, వత్తిపంటలు, నాశన మయ్యాయి 9,000 ఎకరాలలోని వరి, 1,500 ఎకరాలలోని వత్తి, 1,000 ఎకరాలలోని మిర్చి పంటలు నాశన మయ్యాయి ఈ ప్రకటన తెలియ జేసింది.

పశ్చిమ పాకిస్తాన్‌లో తీవ్ర విద్యుత్ కొరత

న్యూఢిల్లీ, అక్టోబరు 14

పశ్చిమ పాకిస్తాన్‌లోని ఉత్తర ప్రాంతంలో తీవ్రమైన విద్యుత్ కొరతమూలంగా, పరిశ్రమలన్నీ మూతబడే ప్రమాదం వున్నదని ఖైబర్‌కు అందినవార్తలబట్టి తెలుస్తోంది. పెషావర్ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ఒకేఒక యూనిట్ చెడిపోయింది ఈవర్క్‌షాప్ కేంద్రం ఉత్పత్తిశక్తి 265000 కిలోవాట్లు కాగా చాలాకాలంగా 94 వేల కిలోవాట్ల మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. అదికూడా యిప్పుడు ఆగిపోయింది

హాంకాంగ్ పోలీసు అధికారి వప్పగింతకు బ్రిటన్ డిమాండు

లండన్, అక్టోబరు 15

హాంకాంగ్ పరిపాలనలో చైనా రైతుల బృందం నిన్న బలవంతంగా తీసుకుపోయి అరెస్టు చేసిన హాంకాంగ్ పోలీసు సూపరింటెండెంటును వెంటనే అప్పగించవలసిందిగా చైనాను అడిగినట్లు నేడు బ్రిటన్ తెలియజేసింది.

మాన్‌కాంట్‌వద్ద తీగలతో నిర్మించిన కాంట్రగరలపై చైనా భూభాగంలోని రైతుల ఏర్పాటులను హాంకాంగ్ పోలీసు అధికారి వింటూండగా, చైనీయులు ఆ అధికారిని బలవంతంగా తమ ప్రాంతంలోకి లాక్కుపోయినట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

గత ఎనిమిది రోజుల్లోను చైనీయులు పలుగుర్ని ఎత్తుకుపోయినట్లు ఆరోపించారు.

ఒరిస్సా తుఫాను బాధితులకు ప్రధాని సహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 14

ఒరిస్సా తుఫాను బాధితుల సహాయార్థం ప్రధానమంత్రి రు. 25,000 మంజూరు చేశారు.

పై మొత్తాన్ని ఒరిస్సా ముఖ్యమంత్రికి పంపారు.

అధిక పన్నులపై ముర్రార్జీ మోజు

అహ్మదాబాద్ అక్టోబరు 16

క్లిష్టపరిస్థితిని దేశం ఎదుర్కొంటున్న దృష్ట్యా, ప్రజాధీకంఅదనపుధారాన్ని మోయవలసిందేనని ముర్రార్జీదేశాయి నేడిక్కడ ఒక సభలో మాట్లాడుతూ సెలవిచ్చారు. పన్నుల భారం తగ్గించడానికి వీలుగా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవాలనే సూచనను తిరస్కరించారు.

దేశం త్వరగా బలసంపన్నం కావాలంటే కష్టాలు భరించక తప్పదన్నారు.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులను తగ్గించుతున్న విషయాన్ని ప్రస్తావించి, కేంద్రంనుండి అదనపు నిధులు కావాలని కోరినపక్షంలో రాష్ట్రాలు పన్నుల్ని రద్దు చేయవున్న తనకి అభ్యంతరం లేదని చెప్పారు.

భారత్‌లో భాగంగా కాశ్మీరుకు స్వతంత్ర ప్రతిపత్తి

కాశ్మీర్ రాజకీయ అశాంతి పరిస్థితికి ఇదొక్కటే పరిష్కార మార్గమని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు ప్రకటన

అలంధర్, అక్టోబరు 15

ఇండియన్ యూనియన్‌లో భాగంగానే కాశ్మీరుకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి యివ్వాలనీ, కాశ్మీరులో రాజకీయ అశాంతికి అదొక్కటే పరిష్కారమార్గమనీ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దండ రాజేశ్వరరావు నేడిక్కడ చెప్పారు.

దేశంలోని ఇతర ప్రాంతాలలో వున్నంత పెద్దగా కాశ్మీరులో మత ఉద్రిక్తత లేదని కాశ్మీరులో పరిశీలించిన పర్యటించివచ్చిన శ్రీ రాజేశ్వరరావుతన అభిప్రాయం వెలిబుచ్చారు. ఆయనతో పాటు పంజాబు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్ మల్‌హోత్రాకూడా పర్యటనలో వున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మత సామరస్యం పూర్తిగా వుందనీ, ఒక పార్టీ నాయకుడు మత కొట్లాటలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేసిన తర్వాతనే కొన్ని పట్టణాల్లో కలహాలు ప్రారంభమైనవనీ రాజేశ్వరరావు చెప్పారు.

కాశ్మీరు లోయలో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని ఎక్కువగా కోరుతున్నారనీ, అందువల్ల పరిస్థితులు మరింత దిగజారిపోతాయనీ చెప్పారు. షేక్ అబ్దుల్లాను వెంటనే విడుదల చెయ్యాలనీ శాంతియుత వాతావరణం సృష్టించడానికి అయన సహాయ పడతారనీ చెప్పారు.

కాశ్మీరు ప్రజల కష్టాలను ఎక్కువచేసే విధంగా దేశంలోని యితర ప్రాంతాల నాయకులు మాట్లాడరాదనీ, ఆ విధంగా అక్కడి పరిస్థితులను చెడగొట్ట రాదనీ ప్రస్తుతం అది అవసరమనీ చెప్పారు.

వియత్నాంపై బెల్జియా, భారత్‌ల ఏకీభావం

బెల్జియా ప్రధాని వెల్లడి

సోఫియా, అక్టోబరు 15

వియత్నాం యుద్ధానికి స్వస్తి చెప్పాలనీ, పశ్చిమ పసిఫిక్‌లో ఇజ్రాయిల్ దూకుడుచర్యలను ఉపసంహరించాలనీ బెల్జియా, భారతదేశాలు ఒకే వైఖరి కలిగివున్నాయని బెల్జియా ముఖ్యమంత్రి త్యోనిస్‌బోవ్ నేడు చెప్పారు.

అంతర్జాతీయ సమస్యలతోపాటు అనేక అంశాలపై శ్రీమతి ఇందిరాగాంధీతో తాను సంప్రతింపులు జరిపినట్లు ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూలో జిస్‌కోవ్ తెలియజేశారు. వియత్నాం, ఎత్తివేసినా సమస్యలపై మొండివైఖరి తాము వ్యక్తపరచామనీ, ఉభయులు వాటిపై ఏకాభిప్రాయం కలవనీ ఆయన అన్నారు.

తనను, తన శ్రీమతిని దారకొను రావలసిందిగా ఇందిరాగాంధీ ఆహ్వానించారనీ, వచ్చే సంవత్సరంలో భారత్ సందర్శించగలనని ఒక ప్రశ్నకు సమాధానంగా జిస్‌కోవ్ చెప్పారు.

బెల్జియా భారత సంబంధాలు పటిష్టపరుచ్చ ప్రధాన మైనవిగా తాను భావిస్తున్నట్లు జిస్‌కోవ్ చెప్పారు. ఉభయదేశాలసిద్ధాంతాలే కాక, ఆర్థిక, శాస్త్రీయ, సాంస్కృతిక సంబంధాలు యితోధికంగా అభివృద్ధి పొందడానికి ప్రధాని వర్యులు సహాయ పడుతుందని చెప్పారు. బెల్జియా-భారత్ మధ్య శాంతిపాలు తమ తటస్థవైఖరి ప్రతిబింబిస్తుందనిఅన్నారు.

బీహారులో పోలీసు కాల్పులు ఇద్దరు మృతి

దసరా వాలారింపు సందర్భంగా

పాట్నా, అక్టోబరు 15

బీహార్ రాష్ట్రంలోని ముజఫర్‌పూర్ జిల్లా పూర్‌సంద్ వద్ద నేడు జరిగిన పటన సందర్భంగా పోలీసు కాల్పులలో ఇద్దరు మరణించారు. పోలీసులు నేటి సాయంత్రం ఊరేగుతున్న ఆధికార సమాచారం ద్వారా తెలియవచ్చింది.

దసరా వాలారింపు సందర్భంగా జరిగిన ప్రదర్శనపై కొంతమంది దాడిజరపడంతో, ఉభయవర్గాలమధ్య ఘర్షణలు జరిగాయి.

నిన్న యిక్కడ పరిస్థితి ప్రశాంతంగానే వుంది. కాని నేడు తిరిగి ఘర్షణలు తలెత్తడంతో, కత్తిపోట్లను గురై ముగ్గురువ్యక్తులు మరణించారు.

పై ఘర్షణలకు రెచ్చిపోయిన ప్రజలు అక్కడి పోలీసులను విస్తుపెట్టడంతో పోలీసులు కాల్పులు జరిపారు. గాయపడిన వారి సంఖ్య తెలియదు.

సూర్‌సంద్ పరిస్థితి అదుపులో పెట్టడానికి ముజఫర్‌పూర్ జిల్లా మేజిస్ట్రేటు పోలీసు సూపరింటెండెంటు హుటాహుటిన బయలుదేరి వెళ్ళారు. ముజఫర్‌పూర్ నుండి పోలీసు దళాలు పంపబడ్డాయని కూడా ఆ వర్గాలు తెలియజేశాయి.

గత శుక్రవారం జరిగిన పటనలో కొట్టుకుపోయిన గాయపడ్డారు.

సూర్‌సంద్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చిందని తాజాసమాచారం ద్వారా తెలిసినట్లు బీహారు పోలీసుమంత్రి శ్రీరామానంద తివారీ చెప్పారు.

నంబూదిరిపాద్‌పై మార్క్సిస్టు శాసన సభ్యుని విమర్శ

తిరువనంతపురం, అక్టోబరు 15

కేరళశాసనసభలోని మార్క్సిస్టుసభ్యుడు, తిరువనంతపురం నియోజకవర్గ శ్రీ టి. వి కోపలరావుదాసు, నంబూద్రిపాద్ ప్రభుత్వవిధానం కార్మికవర్గ వ్యతిరేకమైనదని విమర్శిస్తూ నిన్న ఇక్కడ ఒక ప్రకటన జారీచేశారు.

శ్రీ నంబూద్రిపాద్ స్వయంగా నిర్వహిస్తున్న పోలీసుశాఖ విధానం కేవలం పెట్టుబడిదారీ ప్రయోజనాలను రక్షించడం కోసం మాత్రమే ఉద్దేశించబడినదని శ్రీ కోపలరావుదాస్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

కేరళ విద్యుత్ శక్తి అభివృద్ధిని "హూనాలో" చేసిన 118 మంది ఎస్. ఎం. ఆర్. కార్మికులను అరెస్టు చేయడంపై శ్రీ కోపలరావుదాస్ ఈ ప్రకటన చేశారు.

సింహళానికి సంవత్సరంపాటు ప్రతినెలా వెయ్యి గొర్రెలు

కొలంబో, అక్టోబరు 15

ఒక సంవత్సరంపాటు ప్రతినెలా వెయ్యి గొర్రెలనూ, మేకలనూ సంపాదించి ఎగుమతి చేయటానికి భారతదేశం సమ్మతించింది.

మామూలుగా ఈ జంతువుల ఎగుమతిని భారత ప్రభుత్వం అనుమతించటంలేదు. అయితే సింహళ ప్రభుత్వ ప్రత్యేక విధానపై భారత ప్రభుత్వం సహృదయతతో ఈ ఎగుమతులకు అనుమతిస్తున్నది.

జాతీయ కమిషనర్ నియామకం

తమ్మెకు తయ్యారు గావలసిందిగా ఏ. పి. టి. యు. సి. తన అనుబంధ యూనియన్‌లకు పిలుపునిస్తున్నదని చెప్పారు.

ఇతర కార్మికసంస్థలు, ఐ యన్.టి యు సి, హెచ్ యమ్.యస్.యస్. హెచ్.యం.టి యితర కేంద్రరాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంస్థ సంయుక్తరాష్ట్ర వెలిందగలదన్న విశ్వాసాన్ని అయన వెల్లడించారు.

ప్రత్యక్ష కార్యాచరణకు యస్. జి. వోల సన్నద్ధం

కనీస కోర్కెలు అంగీకరించకపోతే పోరాటం తప్పదని హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబరు 16

నవంబర్ 15లోపల తమ కనీసకోర్కెలు ఐదు, అంగీకరించకపోతే డిశంబర్ మధ్యభాగంలో ఒకరోజు లాంఛన పూర్వక సమ్మె, అప్పటికీ తమ డిమాండ్లు అంగీకరించకపోతే ప్రత్యక్ష కార్యాచరణను ప్రారంభించాలని యిక్కడ సమావేశమైన రాష్ట్ర ఉద్యోగ ప్రతినిధులు నిశ్చయించారు.

రాష్ట్ర ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్లు ప్రతినిధుల సమ్మేళనం నిన్న యిక్కడ శ్రీ రాజబహదూర్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది.

సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఎ. శ్యామసుందరరావు ఈ విషయాన్ని పత్రికల వారితో చెప్పారు.

ఈ క్రింది కనీసడిమాండ్లను అంగీకరించాలని కోరుతున్నారు.

1. వేతన సంయోజనపరిక రద్దుచేయాలి. వేతన సంయోజనాన్ని రద్దు చేయాలి. ద్విసభ సంప్రదింపులద్వారా సూతన వేతనాలు, పని పరిస్థితులు రూపొందించాలి.

2. ఉపాధ్యాయుల సర్దుబాటు సూచన లతో కొన్ని సవరణలుచేసి కొఠారి కమిషన్ సిఫారసులను అమలు పరచాలి.

3. జాతీయ కనుగుణ్యత సూత్రాన్ని యత్నాలు చేసేటట్లు, కేంద్ర ఉద్యోగులతో పాటు కనుగుణ్యం. యింటిఅద్దె అలవెన్సు, పట్టణ అలవెన్సు వెంటనే గ్రాంటుచేయాలి.

4. రిటెంచ్‌చేసిన ఉద్యోగుల సందర్భం తిరిగి తీసుకోవాలి. పదవీ విరమణకాలం పెంచాలనీ, 25 - 30 సంవత్సరాల సర్వీసు నున్నదనినీ, యితర పాయింట్లతోనూ యింకా సూక్ష్మరీజినల్ చేయకు సూచన.

5. విద్య, వైద్య, రవాణా, ఆరోగ్యపై చేసే వ్యయంతోతగిన పెట్టుబడ్డాన్ని పెంచవలసిందిగా.

ప్రత్యక్ష కార్యాచరణకు ముందు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కారం జరుగకోసేందుకు ఉద్యోగ ప్రతినిధులు అన్ని అవకాశాలను ఉపయోగిస్తారని శ్రీ శ్యామసుందర్ చెప్పారు.

అవసరమైనప్పుడు, పరిస్థితిని సమీక్షించేందుకు సంయుక్త కార్యాచరణ సమితి కార్యవర్గం సమావేశం అవుతుంది.

ఆయాస్థాయిలో సంయుక్త కార్యాచరణ సమితులను యేర్పాటు చేయడానికి జిల్లా తాలూకా ప్రాంతీయ ఆఫీసులు పంపిణీ జరిగింది

చౌ-ఎన్-లై చైనా అధ్యక్ష బాధ్యతల నిర్వహణ

హాంకాంగ్, అక్టోబరు 16

చైనా అధ్యక్షుడు లీషావోచీ నిర్వహించాల్సిన కొన్ని పనులను కూడా ప్రధాని చౌ-ఎన్-లై నిర్వహించుకున్నట్లు తెలుస్తోంది.

మావోజెడాంగ్ అధ్యక్షుడికి చైనా సంప్రదాయం వలసిందిగా ప్రధాని చౌ-ఎన్-లై ఆహ్వానం పంపినట్లు ఈరోజు పెకింగ్ రేడియో తెలిపింది. విదేశీ అతిథులకు చౌ-ఎన్-లై ఆహ్వానాలు పంపటం ఇది ప్రథమం కాదు. ఇటీవలనే చౌ-ఎన్-లై ఆహ్వానం పై దాంతిగా అధ్యక్షుడు చైనాలో పర్యటించారు. సాధారణ సాంప్రదాయ ప్రకారం ఒక దేశాధ్యక్షుని, మరో దేశ అధ్యక్షుని వద్దకుంచే ఆహ్వానాలు అందటం జరిగాయి.

లీ.షావ్-చీ ఆయన కర్తవ్యాలను నిర్వహించటానికి ప్రస్తుతం అవకాశం యిస్తున్నట్లులేదు.

ప్రధాని చౌ-ఎన్-లై అధ్యక్ష బాధ్యతలను తాత్కా నిర్వహించుకున్నట్లు టీటీ ఇటీ బోధనచుత

సమాచారశాఖ కార్యక్రమం

చెన్నర్ బొల్సుచే ప్రారంభోత్సవం

ఉదకమండలం, అక్టోబరు 14

భారత్ అమెరికా రాయబారి చెన్నర్ బొల్స్ ఈనెల 25 న అమెరికా సమాచారశాఖ జరిపే కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తుంది. ఈ సదస్సు బుధవారాలు జరుగుతుంది.

మద్రాసు రాష్ట్రమునకు సంబంధించిన వందమంది ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. మద్రాసు ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కూడా పాల్గొంటారని తెలుస్తుంది.

EDUCATIONAL

Revenue Test part I & Criminal Judicial Tests (Andhra pradesh) Questions/ Answers - Available.

Apply:
Account Test Institute,
Egmore, Madras-8.

ANDHRA UNIVERSITY
Colleges of Arts, Commerce & Law,

The Anhra University has decided to start a Post - Graduate Diploma Course in Sanskrit as an evening course during the current academic Year. 1967-68. The duration of the course is one academic Year. Applications for admission to the course should be submitted in the prescribed forms which will be supplied by the Principal, Audhra University Colleges of Arts, Commerce & Law, on or before the 25th of October. Requisitions for the supply of application forms should be accompanied by (1) a self - addressed and 20 paise stamped envelope of size 10" × 4" and (2) Indian Postal Order of value of Rs. 1/- (Rupee one only) issued in favour of PRINCIPAL, ANDHRA UNIVERSITY COLLEGES OF ARTS, COMMERCE & LAW WALTAIR (by designation only and not by name) towards cost of each application form payable at Waltair Post Office.

Principal:
Colleges of Arts, Commerce & Law



టెండరు నోటీసు

గిద్దలూరు గ్రామ పంచాయతీ (కర్నూలు జిల్లా)

28—10—67 వ తేదీ సాయంత్రము 3 గంటలకు గిద్దలూరు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే యీ దిగువ పనులకు సీలు టెండర్లు తీసుకొనబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర నం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం
1.	గ్రామపంచాయితీ వీధి పబ్లిక్ పాయిఖానాలో కంపార్టుమెంటు I నిర్మించుట	రూ. 5000.00
2.	గ్రామపంచాయితీ వీధి పబ్లిక్ పాయిఖానాలో కంపార్టుమెంటు II నిర్మించుట.	రూ. 5000.000
3.	గ్రామపంచాయితీ వీధి పబ్లిక్ పాయిఖానాలో కంపార్టుమెంటు III నిర్మించుట.	రూ. 4500.00
4.	గ్రామపంచాయితీ వీధి పబ్లిక్ పాయిఖానాలో కంపార్టుమెంటు IV నిర్మించుట.	రూ. 5000.00
5.	కాపెట్టి బాలయ్యగారి వీధి పిమెంటురోడ్డు వేయుట.	రూ. 5000.00

(సం.) యం. నారాయణ రెడ్డి,
కార్యనిర్వహణాధికారి,
గిద్దలూరు పంచాయతీ.

భారత క్రికెట్ జట్టుకు పటౌడీ నాయకత్వం: 4 గురు హైద్రాబాద ఆటగాళ్ళకు అవకాశం

క్రికెట్ సెలక్షన్ కమిటీ ప్రకటన

బొంబాయి, అక్టోబరు 15

ఆస్ట్రేలియా, న్యూజిలాండులలో నవంబరు 22 నుండి మార్చి 12 వరకూ పర్యటించబోయే భారత క్రికెట్ జట్టుకు పటౌడీ నాయకత్వం వహించాలని సెలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. భారత క్రికెట్ కంట్రోలబోర్డు కార్యదర్శి శ్రీ శ్రీరామన్ ఈరోజు ప్రకటించారు. శ్రీ పటౌడీ వయస్సు 24 సంవత్సరాలు.

ఈ పర్యటనలో పాల్గొనబోయే శ్రీ పటౌడీ ప్రకటించినట్లు ఒక ఢిల్లీ పత్రికలో వారం రోజుల క్రిందటనుండి పాఠకులకు విదితమే.

పటౌడీ వుపయోగ బోనస్ నుండి బొంబాయి వచ్చి సెలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ జట్టులో పాల్గొనబోయే ఆటగాళ్ళను 23 మందిని కూడా సెలక్షన్ కమిటి ఎన్నిక చేసింది. చివరకు పర్యటనలో పాల్గొనబోయే జట్టును ఈ 23 మంది నుండి ఎన్నిక చేస్తారు.

పటౌడీ ఇంతవరకూ 24 టెస్టులలో ఆడాడు. 43 ఇన్నింగ్స్‌లలో ఈయన వరసగా 41.04 పరుగులను సాధించాడు. 1962 వెస్ట్ ఇండీస్ పర్యటనలో నారీ కంట్రాక్టరు కెప్టెన్‌గా వున్నప్పుడు ఈయన వైస్ కెప్టెన్ చేశాడు. అయితే నారీ కంట్రాక్టర్ గాయపడి భారతదేశం తిరిగి వచ్చివేయడంతో పటౌడి కెప్టెన్ అయ్యాడు. అప్పటినుండి ఈయన దేశ విదేశాలలో ఆడిన భారత జట్టులకు కెప్టెన్‌గానే వున్నారు. బతే గత ఇంగ్లాండు పర్యటనలో భారతజట్టు 'డిగ్ దాడుకు ఆట ప్రదర్శించిన తరువాత పటౌడీ నాయకత్వం నుండి తొలగించాలని విమర్శలు వచ్చాయి.

ఇప్పుడు ప్రకటించిన జట్టులో ఇంగ్లండులో పర్యటించిన గుహ. మోహల్‌లకు స్థానం యివ్వలేదు. క్రికెట్ ఆటనుండి విరమించుకుంటున్నానని ప్రకటించిన మంజ్రేకర్‌కు స్థానం యివ్వబడింది. 4 గురు హైదరాబాదు ఆటగాళ్ళు, జయసింహ, బెయిగ్, అబీద్ దారీ, గోవిందరాజులకు అవకాశం ఇవ్వబడింది.

ఈ ఆటగాళ్ళంతా నవంబరు 7 నుండి 'ఖడక్‌వస్లా'లో ప్రాక్టీస్ చేయాలనీ, తరువాత జట్టు ఎన్నిక చేయబడుతుందని సెలక్షన్ కమిటీ ప్రకటించింది.

భారతజట్టుకు మేనేజరుగా శ్రీ గులాం మహమ్మద్

బొంబాయి, అక్టోబరు 15

ఆస్ట్రేలియా, న్యూజిలాండులో పర్యటించబోయే భారతజట్టుకు మేనేజరుగా శ్రీ గులాం మహ్మద్, కోరికారిగా శ్రీ ఎ. ఎస్. మోహ్‌లను నియమిస్తూ ఈ ఉదయం ఇక్కడ సమావేశమైన భారత క్రికెట్ కంట్రోలు బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయించింది.

హైదరాబాదుకు చెందిన శ్రీ గులాం మహ్మద్ భారత జట్టుకు మాజీ కెప్టెన్. 1962 లో వెస్టిండీస్‌లో పర్యటించిన భారత క్రికెట్ జట్టుకు ఆయన మేనేజరుగా వ్యవహరించారు.

పర్యటనను ఎదుర్కొంటుంది.

మద్రాసు జట్టులో వెర్రియన్న (34 పరుగులు) వెంకటరాఘవన్ (30 పరుగులు) సత్యేందర్‌సింగ్ 33 పరుగులతో అవుట్ కాలేదు) లు మాత్రమే మైసూర్ బౌలింగ్‌కు కొంత ప్రతిఘటన ఇవ్వగలిగారు. మైసూర్ బౌలర్లు ప్రసన్న అద్భుతంగా బౌల్ చేసి, 25 పోవర్లలో 34 పరుగులిచ్చి 4 వికెట్లు సాధించాడు. చంద్రశేఖర్ 30.2 పోవర్లలో 58 పరుగులిచ్చి 4 వికెట్లు సాధించాడు.

మైసూర్ ఆటగాళ్ళు రెండవ ఇన్నింగ్స్‌లో ప్రధానంగా పరుగుల కోసమే ఆడారు. వారు 120 నిముషాలలో 148 పరుగులు సాధించారు. సుబ్రహ్మణ్యం 37 నిముషాలలో 49 పరుగులు చేశాడు. ఆరోకియాండ్ 33 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ పోటీలో సుబ్రమణ్యం బాలా తేలికగా 'సెంచరీ'ను సాధిస్తూ ప్రఖ్యాత భారత ఆటగాడు శ్రీ పి. కె. నాయుడును గుర్తుకు తెచ్చాడు.

ఇతర కీడా వార్తలు

విజయవాడ, అక్టోబరు 15

ఇక్కడ జరుగుతున్న టి.వి. రామయ్య స్మారకకప్పు జూనియర్ క్రికెట్ పోటీలో గుంటూరు ఎట్టాపిపురం క్రికెట్ క్లబ్బు 33 పరుగులతో సిటీ క్రికెట్ క్లబ్బు (విజయవాడ)ను ఓడించి ట్రోఫీని గెల్చుకుంది.

* * *

లండన్, అక్టోబరు 15

ఈ రోజు స్పెయిన్ టెన్నిస్ ఫెడరేషన్ అధికారులతో మాట్లాడిన అనంతరం దక్షిణాఫ్రికా డెవిస్‌కప్ టెన్నిస్‌జట్టుమేనేజరు శ్రీ క్లాడీ లిస్టర్, తేదీల నిర్ణయంపై తన అభిప్రాయంలో మార్పులేదనీ, భారత డేవిస్ కప్పుజట్టు మానేజర్ శ్రీ ఇన్నాతో మాట్లాడి ఏ విషయమూ ప్రకటించగలననీ తెలియజేశాడు.

* * * *

కటక్, అక్టోబరు 15

నవంబరులో రంగూన్‌లో ప్రారంభమయ్యే ఆసియాకప్పు ఫుట్‌బాల్ పోటీలో పాల్గొనబోయే భారత ఫుట్‌బాల్ జట్టు ఆటగాళ్ళు 16 గురి పేర్లను అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య సెలక్షన్ కమిటీ నేడు ప్రకటించింది. వీరంతా బొంబాయిలో ప్రాక్టీసు చేసిన అనంతరం జట్టు వివరి ఎన్నికజరుగుతుంది.

* * *

కటక్, అక్టోబరు 15

ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్పు పోటీ క్వార్టర్ ఫైనల్సులో బెంగాల్‌జట్టు మద్రాసుజట్టును 4.1 గోలులతో వోడించింది

* *

తిరువనంతపురం, అక్టోబరు 15

ఇక్కడ నేడు మైసూరు, పంజాబు స్త్రీల జట్టులకు మధ్య జరగాల్సిన జాతీయ స్త్రీల హాకీ ఛాంపియన్ షిప్ ఫైనల్సు పోటీ వర్షం వల్ల వాయిదా పడింది

* * *

బొంబాయి, అక్టోబరు 15

ఇక్కడ బొంబాయి, మహారాష్ట్ర క్రికెట్ జట్టులకు మధ్య జరుగుతున్న ఉత్తర మండల రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో మహారాష్ట్ర జట్టు మొదటి ఇన్నింగ్సులో 342 పరుగులు చేయగా, బొంబాయి జట్టు మొదట ఇన్నింగ్సులో 3 వికెట్ల నష్టంతో 208 పరుగులను సాధించింది. ఇంకా 7 వికెట్లు వుండటంవల్ల బొంబాయి మొదటి ఇన్నింగ్సు ఆధిక్యత సంపాదించి అవకాశాలు హెచ్చుగా వున్నాయి.

* * *

కాలిఫోర్నియా, అక్టోబరు 15

న్యూజిలాండుకు చెందిన మోహరుకారు సందెగారు శ్రీ ట్రూస్ సిక్‌లారెన్ తన మెక్‌లారెన్ చెవర్‌లెట్ కారులో 201.7 మైళ్ళు మాంటిరే గ్రాండ్‌ప్రిక్స్ మోటారు కార్ల పరుగు పందాన్ని గెల్చుకున్నారు.

రంజీట్రోఫీ క్రికెట్

మైసూర్ ఆధిక్యత మద్రాసు ఓడిపోయే సూచనలు

బెంగుళూరు, అక్టోబరు 15

నిన్నటి నుండి ఇక్కడ మద్రాసు,మైసూరు జట్టులకు మధ్య జరుగుతున్న దక్షిణ మండల రంజీట్రోఫీ పోటీలో మైసూరు జట్టు నిన్న ఆట ఆధారయే సమయానికి 7 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. అంతకుముందు మద్రాసు జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 127 పరుగులకే అవుటయిపోయింది. అందువల్ల మైసూరు జట్టుకు మొదటి ఇన్నింగ్సులో 120 పరుగుల ఆధిక్యత లభించింది. ఇప్పుడు మైసూరు జట్టుకు, 3 రెండవ ఇన్నింగ్సు వికెట్లు వుండగా మైసూరు కన్న 286 పరుగుల ఆధిక్యతలో వుంది. రేపు జరుగబోయే ఆఖరి రోజు ఆటలో మద్రాసు గట్టు నను

హైఫాంగ్ నౌకాస్థావరంపై అమెరికా విమానాల దాడులు

సైగాన్, అక్టోబరు 15

ఉత్తర వియత్నాం రేవు పట్టణం హైఫాంగ్‌లోని నౌకా స్థావరంమీద, గిడ్డంగిమీద అమెరికా నౌకాదళ జెట్ విమానాలు నిన్న మొదటి సారిగా బాంబు దాడులను జరిపాయని అమెరికా సైనికాధికారి ఒకరు ఈరోజు ఇక్కడి పత్రికలకు ప్రకటించారు.

ముఖ్య లక్ష్యంమీద దాడులు జరపాలన్న ప్రొత్త విధానానికి అనుగుణంగా ఈ దాడులు జరిగినట్లు ఆ సైనికాధికారి ప్రకటించారు.

'చే' గవేరా మృతిపై విరుద్ధ వార్తలు

లాపాజ్, అక్టోబరు 14

క్యూబా మాజీమంత్రి 'చే' గవేరా బొలీవియాలో గెరిల్లాలకు, సైనిక దళాలకు మధ్య జరిగిన సాయుధ సంఘర్షణలో మరణించినట్లు వెలువడిన వార్తపై పరస్పర విరుద్ధమైన వాఖ్యలు వెలువడుతున్నాయి.

బొలీవియా ప్రభుత్వం 'చే' గవేరా భౌతిక కాయం అంటూ ప్రదర్శించిన దేహం నికారాకు రొమెన్ అనే గెరిల్లా శవం మాత్రమేనని గవేరా సోదరుడు డాక్టరు రాబర్టో గవేరా బొలీవియా నుంచి అర్జంటీనాలోని బుయనోస్‌కు తిరిగి రాగానే ప్రకటించారు

వేలిముద్రల దాఖలా!

గత వారాంతంలో 'చే' గవేరా బొలీవియాలో సాయుధ సంఘర్షణలో మరణించి వుంటారని 'వేలిముద్రల దాఖలాను' బట్టి అమెరికా ప్రభుత్వం నమ్ముతున్నదని వాషింగ్టన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది.

'చే' గవేరా తెగనవేలు అనిచెప్పి ఒక దానిముద్రను బొలీవియా ప్రభుత్వం పత్రికా విలేకరులకు చూపిస్తున్నది.

'చే' గవేరా మృతిగురించి బొలీవియా ప్రభుత్వం చెబుతున్నదంతా కట్టుకథలా వుందని, గయానా పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ ప్రధాన కార్యదర్శి జానెట్ జగన్ ప్రకటించారు.

అమెరికా ఘాతుకానికి ఆస్ట్రేలియా విచిత్ర సమర్థన

ఐ.రా.స, అక్టోబరు 13

వియత్నామ్‌లో అమెరికా అనుసరిస్తున్న విధానాన్ని ఐ.రా.స. జనరల్ అసెంబ్లీలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పాల్ హాస్‌లక్ నేడు పూర్తిగా సమర్థించారు. అమెరికా విధానాలను విమర్శిస్తున్నవారిని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.

అమెరికా తనవద్దగల అణ్వస్త్రాలువంటి వాటిని ఉత్తర వియత్నాంపై వినియోగించకుండా ఇప్పటికీ ఎంతోనిగ్రహం ప్రదర్శిస్తున్నదని, అలాంటి అమెరికాను దాంబుదారులను విలువచేయాలని కోరటం జేనఖలని ఆయన వెలువిచ్చారు.

సైగాన్ సైనిక ముఠాకు అన్ని విధాల సహాయంచేస్తూ, యుద్ధాన్ని కొనసాగిందానికే ఆస్ట్రేలియా నిర్ణయించుకొన్నదని ఆయన అన్నారు.

బర్మాలో రాజకీయ డిటెన్యూల విడుదల

రంగూన్, అక్టోబరు 13

బర్మా ప్రభుత్వం నిన్న, నేడు మొత్తం 493 మంది రాజకీయ డిటెన్యూలను విడుదల చేసింది. వీరిలో బర్మా మాజీ అధ్యక్షుడు యు ఎస్ మాంగ్, పాత్రికేయ స్వాతంత్ర్య సమాఖ్య సభ్యులు, వామపక్ష జాతీయ ఐక్య సంఘపు సభ్యులు, విద్యార్థులు, బౌద్ధ సన్యాసులు, వ్యాపారులు కలరు.

బ్యాంకాక్‌లో భారతీయ నిర్బంధితులు

న్యూఢిల్లీ, అక్టోబరు 14

ఇప్పటికే పాకిస్తాన్‌లో నిర్బంధించబడిన భారతీయులవిషయం భారత ప్రభుత్వం ఆలోచిస్తోందనీ, ప్రస్తుతం పాకిస్తాన్‌లో 158 మంది భారతీయులు నిర్బంధింపబడ్డారనీ శ్రీ ఎస్. సి. కటారీ లేబరు భారత విదేశీ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ సమాధానంయిచ్చారు

ఉడ్ పేటలో యువతి ఆత్మహత్య

విజయవాడ, అక్టోబరు 14

విజయవాడలోని ఉడ్ పేటలో నిన్న రాత్రి 9 మంది ఏసుపోగు లలితమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియ వచ్చింది.

ఆమె భర్త పేరు ఏసుపోగు యేసయ్య. ఆమె వయస్సు 19 సంవత్సరాలు.

ఈ కేసును 4 వ టౌన్ పోలీసుస్టేషన్ వారు దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి.)

కోలవెన్ను లో ఎడ్ల పందాలు

కోలవెన్ను, అక్టోబరు 14

కృష్ణాజిల్లా కోలవెన్నులో అక్టోబరు 28, 29 తేదీలలో ఎడ్ల పందాలు జరుగుతాయి. ఒక ఎడ్డు, రెండు ఎడ్డుల బండల పోటీ స్వారీ పోటీలు జరుగుతాయి. 25 వ తేదీలోగా పోటీలోపాల్గొనే వారు దరఖాస్తులు కార్యదర్శికి పంపాలి.

అంతిమ విజయం వియత్నాం వీరులదే!

వియత్నాంగ్ యోధులకు హోచ్ మిన్ సందేశం

హానోయ్, అక్టోబరు 15

అమెరికా దురాక్రమణదారులపైన దాని కీలుబొమ్మలపైన వియత్నాం ప్రజలు అంతిమ విజయం సాధించగలరని దక్షిణ వియత్నాం వియత్కాంగ్ వీరులకు ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ ఒక సందేశం యిస్తూ ఉద్ఘాటించారు.

హోచిమిన్ సందేశాన్ని హానోయ్‌లో మొన్న రాత్రి విడుదల చేశారు.

"అమెరికా దురాక్రమణదారులకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో వియత్నాం ప్రజలందరూ అనేక కష్టాలను, నష్టాలను యెదుర్కొనవలసి వుంటుంది. అయితేనేమి ప్రజలు అమెరికా దురాక్రమణదారులను తప్పక ఓడించగలరు. దక్షిణ వియత్నాంను విముక్తి చేయగలరు. ఉత్తర వియత్నాంను రక్షించగలరు. మన పితృదేశాన్ని శాంతియుతంగా ఏకం చేయడానికి మీరూ మనల్ని ఎదిరించగలరు" అని హోచిమిన్ తన సందేశంలో తెలిపారు.

ఇటీవల దక్షిణ వియత్నాంలో జరిగిన ప్రజాస్వామ్య విముక్తిసైన్యం జాతీయవిముక్తి సంఘటనలోని యోధుల నడుమ పంపిన ఈ సందేశంలో అంకుల్ హో అని సంతకం చేశారు.

సదస్సు జవాబు

వియత్నాం వీర యోధుల సదస్సువారు అధ్యక్షుడు హోచ్ మిన్‌కు తిరిగి ఒక సందేశం పంపిస్తూ తాము దక్షిణ వియత్నామ్‌ను విముక్తి చేయడానికి మరింతగా ప్రయత్నాలు చేయగలమని ఉదాసీనత వహించరాదని త్యాగాలకు, పరీక్షలకు యెదురొడ్డి పోరాడగలమని హామీ యిచ్చారు. విజయం సాధించగలమన్నకృతనిశ్చయంతో వున్నామని తెలిపారు.

"ఉ. వియత్నాంపై బాంబుదాడులను ఆపాలి"

పత్రికా గోష్ఠిలో ప్రధాని ప్రకటన

సోఫియా, అక్టోబరు 15

ఉత్తర వియత్నాంపై బాంబుదాడులను ఆపివేయాలని భారత దేశం దృఢంగా అభిప్రాయ పడుతోందని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి భారతదేశం మరికొన్ని దేశాలతో కలిసి తీవ్రంగా కృషి చేస్తూందని కొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

వియత్నాం సమస్య రాజకీయంగా పరిష్కరింపబడాలనీ, అందుకు ముందు మొదటగా ఉత్తర వియత్నాంపై బాంబు దాడులను ఆపివేయాలని అనేక దేశాలు భావిస్తున్నట్లు వార్తాపత్రికలలో తాను చూస్తున్నానని ఆమె అన్నారు.

తాష్కెంటు ప్రకటనను అమలు జరపాలని భారత దేశ దృఢ నిర్ణయమనీ, పెరికమ్యూనికేషన్ సర్వీసు విషయంలో యిటీవల భారత - పాకిస్తాన్‌లు ఒప్పందంపై సంతకాలు పెట్టినట్లు తనకు తెలియదనీ, భారత - పాక్ సంబంధాలపై వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

కాంతియుత సహజీవనానికి మరో ప్రత్యామ్నాయం లేదని చెప్పారు.

భారత - బ్రిటెన్ మధ్య యిటీవల జరిగిన ఒప్పందం మేరకు, భారత్ బ్రిటెన్ నుండి ఆహార విద్యుత్ యంత్రాలను, నడుకుల రవాణా నౌకలను కొంటుందని చెప్పారు.

21 మంది అమెరికా మెరైన్ సైనికులవధ

దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి దళాలచే

సైగాన్, అక్టోబరు 14

దక్షిణ వియత్నాంలోని అమెరికా నౌకా కేంద్రం కాన్ థియోన్ వద్ద జాతీయ విముక్తి దళాలు నేడు 21 మంది అమెరికా మెరైన్ సైనికులను దంపివేసినట్లు అమెరికా సైనిక ప్రతినిధి యిక్కడ చెప్పారు.

లావోస్‌లో రెండు అమెరికా విమానాల కూల్చివేత

హాంకాంగ్, అక్టోబరు 14

లావోస్‌లో వియాంగ్ చౌలాంగ్ రాష్ట్రంలో అమెరికా సైనిక విమానం తెల్లవారు రెండు విమానాలు ఢీకొనడంతో ఉ. లావోస్ సామ్రాజ్యవాదులు వాటిని నాశనం చేసినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ తెలియజేసింది.

పూర్వ ప్రాంతంలోని అమెరికా దురాక్రమణదారు కీలుబొమ్మ సైన్యాలకు వైమానిక సైనిక సహకారాలను సరఫరా చేస్తూన్నాయని విమానాలు వియత్నాం తెలియజేసింది.

1964 మే 17 నుండి 1967 సెప్టెంబరు 30 వరకు లావోస్‌లో 612 అమెరికా విమానాలు నాశనం చేయబడ్డాయి పాక్షికంగా లావోస్ విమానాలు ధ్వంసం చేసినట్లు ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

సోవియట్ రక్షణ పాటవం

మాస్కో, అక్టోబరు 15

సోవియట్ యూనియన్ రక్షణపాటవాన్ని పటిష్టం చెయ్యడానికి అవసరమైన కృషి అంతా చేస్తున్నామని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడు చెప్పారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో స్టాలిన్‌గ్రాడ్‌లో జరిగిన పోరాటానికి వోల్గానదివద్ద ఎత్తైన కొండపైన నిర్మించిన చిహ్నాన్ని ఆవిష్కరిస్తూ బ్రెజ్నేవ్ ప్రసంగించాడు.

వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణ యుద్ధం కొనసాగుతుందనీ, సామ్రాజ్యవాదులు తమపెత్తనం నెలకొల్పు కునేందుకు ప్రజల ప్రాణాలు హరిస్తున్నారని చెప్పారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ ప్రభుత్వం వియత్నాం రక్షణ పాటవాన్ని ఆధునీకరించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు.

అంతరిక్షంలో ఎగిరే పళ్ళెలు

కాల్గరీ (అల్బర్టా), అక్టోబరు 14

ఇటీవల కాల్గరీ జిల్లాలోని ప్రజలను భయ భ్రాంతులను చేసిన ఎగిరే పళ్ళెల వరిలనకు కెనడా వైమానికశాఖ పూనుకుంది.

గత బుధవారం రాత్రి ఒక స్త్రీ కాయలో ఇంటికి వెనుతిరుగుతూంటగా ఆకాశంనుంచి కక్షు మిరుమిట్లు కొలిపే వెలుతురు కనిపించినట్లు తెలియ జేసిన మటనను అధికార పైళ్ళలో రికార్డు చేశారు.

ఆ సమయంలో సుమారు 1000 అడుగుల ఎత్తున ఒక నల్లటి పళ్ళెంతన చుట్టూ నాలుగు స్క్రూలు తిరిగిందనీ, పరిమాణంలో కాలు ఇంజను, కాలులోని విద్యుత్పరికరాలు పూర్తిగా చెడిపోయినట్లు ఆమె తెలియ జేసింది.

ఆ ఎత్తైన అదృశ్యమై పోవడంతో తన కాళ్ళు తిరిగి మామూలుగా పనిచేసినట్లుకూడా ఆమె తెలియజేసింది.

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణకు 'బ్రహ్మవిద్యాభాస్కర' బిరుదు

మద్రాసు, అక్టోబరు 14

భారతీయ విద్యాభవన్ డిసెంబరు 17 న బొంబాయిలో ప్రారంభమయ్యే త్రైవార్షిక ఉత్సవాలలో ఒక ప్రత్యేక పట్టప్రదాన ఉత్సవం జరుపుకుంటుంది. ఈ ప్రత్యేక పట్టప్రదానోత్సవంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు 'బ్రహ్మ విద్యాభాస్కర' అన్న బిరుదును ఇస్తారు.

ఎక్కడ గుర్రు కావలెనో అక్కడ

ఏషియన్ పెయింట్స్

ట్రాక్టర్ సింథెటిక్ వాషబుల్ డిస్టెంపర్

* సులభంగా కడుగదగినది
* మన్నికైన సొగసగు నునుపైన ముగింపు
* 30 ముదురు మరియు లేత రంగులలో గలదు
* రోలర్‌తోగాని లేక బ్రష్‌తోగాని పూయవచ్చును
* గోడలకు, ఇటుక కట్టడములకు, కాంక్రీట్ మరియు ఎస్‌బెస్టస్ ఉపరితలములకు దివ్యమైనది

మీ దగ్గర చక్కని పరిశ్రమకు యోగ్యమైన ప్లాను ఉండి, కావలసిన సాంకేతిక పరిజ్ఞానముండి, అవసరమైన సామర్థ్యము ఉంటే



మీరు లఘుపరిశ్రమ నొకటి నెలకొల్పి, నడుపుటకు మేము మూలధనము ఇస్తాము!

ఇతర వివరాలు సమీపంలో నున్న స్టేట్ బ్యాంకు ఆఫీసులో దొరుకుతాయి

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్ ప్రింటర్, ఆంధ్ర పబ్లిషర్ కె.బుగ్గన్నగారు పబ్లిషర్ గా, ప్రజాశక్తి కమిటీ తరపున ప్రింటర్ పబ్లిషర్ గా, ప్రజాశక్తి ముద్రణాలయం లిమిటెడ్, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడలో ముద్రించారు.